
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 17, డిసెంబర్ 2023 | 16 పేజీలు



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



8లో...

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి
# ప్రతి ఒక్కరు సహకరించాలి



16లో...

న్యాయమూర్తుల, పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి



2 లో..

## ఇక గ్రామస్థాయిలో
# ప్రజావాణి

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. హైద్రాబాద్ ప్రజా భవన్ వద్ద వారంలో రెండు రోజుల పాటు ప్రజా వాణి నిర్వహించి సమస్యలపై ప్రజలు అందజేసే వినతిపత్రాలను స్వీకరిస్తున్నారు. పెద్ద ఎత్తున ప్రజలు సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తుండడంతో స్పందన లభిస్తుంది. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా ప్రజాభవన్‌కు చేరుకుని బారులు తీరి వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.

**నెలలో రెండు రోజులు నిర్వహణ**
**అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు**

## ఆవు దూడపై
# పులి దాడి

భయాందోళనలో గ్రామ ప్రజలు



2 లో..

**నూతనకల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** తల్లి ఆవు చనుపాల పాడుగు దగ్గర ఉండి పాలు తాగాల్సిన ఆవు దూడ తెల్లవారేసరికి చనిపోయి అవయవాలను గుర్తు తెలియని జంతువు తిని పడి ఉండడంతో పులి వచ్చి ఆవు దూడను తీనేసిందని ఆనుమానంతో ప్రజలు భయాందోళనలకు గురైన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల ఆవాస గ్రామం నూతన గ్రామపంచాయితీగా ఏర్పడిన కొత్త తండాలో శనివారం చోటుచేసుకుంది.

## రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్‌కు నిధులు మంజూరు అవుతాయని అంచనా

ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన రాజగోపాల్‌రెడ్డి



16లో...

# ఇక గ్రామస్థాయిలో ప్రజావాణి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో నిర్వహించిన సమావేశంలో పట్టణ, గ్రామ స్థాయిల్లో కూడా ప్రజా వాణి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర రాజధానికి వచ్చి సమస్యలపై వినతిపత్రాలు సమర్పించాలంటే దూరభారంతో పాటు సమయం తీసుకుంటుంది. ఈ క్రమంలో పట్టణ, గ్రామాల స్థాయిల్లో ప్రజావాణి నిర్వహిస్తే అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించవచ్చని హైద్రాబాద్ వరకు రావాల్సిన అవసరం ఉండదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిసు_న్నారు. ప్రతి నెలలో రెండు రోజుల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజావాణి సభలు నిర్వహిస్తే క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. ప్రజల నుండి వచ్చే విన్నపాలు, ఫిర్యాధులు డిజిటలైజేషన్ చేయాలని ఎప్పటికప్పుడు ప్రజలకు స్టేటస్‌ను తెలపాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైద్రాబాద్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఈ విషయమై ముఖ్యమంత్రి చర్చించారు. పట్టణ, గ్రామ స్థాయిలో ప్రజావాణి నిర్వహిస్తే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఏర్పడడంతో పాటు సమస్యలు పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. ఎంతో మంది రేషన్ కార్డుల నిమిత్తం ధరఖాస్తులు చేసుకుని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నికల ముందు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోలేదు. ఎంతో మంది అర్హులు తెల్లరేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్ కార్డు అవసరం ఉండడంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా త్వరలో కొత్త రేషన్ కార్డులు మంజూరుకు చర్యలు తీసుకుంటుంది. అంతే కాకుండా గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎంతో మంది అర్హులకు అందలేదు. గత ప్రభుత్వం లాటరీ పద్దతిలో లబ్దిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో అర్హులైన కొందరు ఇళ్లు రాక నష్టపోయారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అన్ని గ్రామాల్లో అర్హులందరికీ అందజేయాలని ప్రజావాణిలో వినతులు వెల్లువెత్తుతున్నాయి. ఫించన్‌ల కోసం భారీ సంఖ్యలో ధరఖాస్తులు చేసుకున్నారు. వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఫించన్ల కోసం ధరఖాస్తులు చేసుకుని నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫించన్‌లను పెంచుతున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొన్న నేపథ్యంలో ఫించన్లు మంజూరు చేయాలని వినతులు వెల్లువెత్తుతున్నాయి. బిసిల్లోని 14 కులాల వారు రెండవ విడతలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరుతున్నారు. ధరఖాస్తులు చేసుకున్న వారు మూడు నెలలుగా ఆర్థిక సహాయం మంజూరుకై ఎదురు చూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు. ఎంతో మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలు రాసేందుకు సిద్దంగా ఉన్నారు. నోటిఫికేషన్లను జారీ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని గతంలో వాయిదా పడిన పోటీ పరీక్షలన్నింటిని వెంటనే నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేయాలంటున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రకటించి ఒక్కొక్కటిగా నోటిఫికేషన్‌లు జారీ చేసి భర్తీ చేయాలంటున్నారు. నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వ ంపై ఎంతో ఆశలు పెట్టుకున్న నేపథ్యంలో ఏ మేరకు న్యాయం చేయనుందో నిరుదో ్యగులు వేచి చూస్తున్నారు. కాగా గ్రామాల్లో సర్పంచ్‌లు వివిధ అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశారు. బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, అప్పుల ఊబి నుండి గట్టెక్కించాలని పలువురు సర్పంచ్‌లు విన్నవించారు. రహదారుల మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాల్లో పల్లెవెలుగు బస్సుల సంఖ్యను పెంచాలని, అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలని, మద్యాహ్న భోజన పథక కార్మికుల బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని మరెన్నో సమస్యలతో కూడిన వినతిపత్రాలను ప్రజావాణిలో విన్నవిస్తున్నారు. దీంతో స్పందించిన ప్రభుత్వం పట్టణాలు, గ్రామ స్థాయిల్లోనే ప్రజావాణి నిర్వహిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండడంతో పాటు క్షేత్ర స్థాయిలోనే సమస్యలు పరిష్కరించవచ్చనే ఆలోచనకు వచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో త ్వరలో షెడ్యూల్‌ను నిర్ణయించి నెలలో రెండు రోజుల పాటు పట్టణాలు, గ్రామస్థాయిల్లో ప్రజావాణి నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుండి ధరఖాస్తులను సీ ్వకరించేందుకు నమూనా పత్రాన్ని రూపొందించే పనిలో అధికారులు ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నమూనా పత్రాలను రూపొందిసు_న్నారు. ప్రజావాణితో క్షేత్రస్థాయిలో ఎక్కువ మొత్తంలో సమస్యలు పరిష్కారం కానున్నాయి. ప్రతి ఒక్కరు హైద్రాబాద్ వెళ్లకుండా ఉండేందుకు పట్టణ, గ్రామ స్థాయిల్లో ప్రజావాణి ఉపయోగపడనుంది.

# ఆవు దూడపై పులి దాడి

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామస్తులు పారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాంకుడోత్ బీల్యా తన వ్యవసాయ బావి వద్ద పశువుల పాకలో తనకు గల ఆవులను, గేదెలను ప్రతినిత్యం అక్కడే కట్టేసి ఉంచేవాడని, ఇటీవలే ఆవు దూడలను జన్మనిచ్చిందని రోజువారిగా పాలు పితకడానికి శనివారం ఉదయాన వెళ్లి చూడగానే ఆవు దూడ మృతి చెంది ఉండడంతో లబోదిబోమని ఏదో జంతువు తిని ఉండవచ్చు అని బావించి ఆవు దూడ దేహాన్ని పూడ్చి వేసినట్లు తెలిపారు. కాగా వీళ్ల పక్కనే వ్యవసాయ బూమిలో పెసర పంట వేసి నీల్లు పెట్టి ఉండడంతో ఆవు దూడను తినడానికి వచ్చిన జంతువు కాళ్ల వేలిముద్రలు ఉండడంతో అది పులియేనని బావించిన ప్రజలు భయబ్రాంతులకు లోనై వెంటనే పోలీస్ అదికారులను సమాచారం అందించినట్లు వారు తతెలిపారు. వెంటనే పోలీస్‌లు అక్కడికి చేరుకొని పరిశీలించిన అనంతరం పారెస్ట్ ఆఫీసర్లకు సమాచారాన్ని అందించగా పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్లు బీట్ ఆఫీసర్ బి. మురళి లు సంఘటన స్థలానికి చేరుకొని ప్లగ్ మార్క్స్, వేలిముద్రలను పరిశీలించి అవిహైనా అనే తోడేలు జాతికి చెందిన జంతువుగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఆ జంతువు ద్వారా మనుషులను ఎలాంటి హాని కలగదని, అవి రాత్రి పూట మాత్రమే చిన్న చిన్న దూడలపై జంతువులపై దాడి చేస్తూ ఉంటాయని ప్రజలు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. దాంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నట్లు తెలిపారు.

# స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలి

అనంతగిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలోల స్కావెంజర్ పోస్టులను వెంటనే నింపాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచే భాద్యతను గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు అప్పగించడం సరైన ఫలితాలను ఇవ్వలేదని, పాఠశాలలు, బాత్‌రూమ్‌లు అపరిశుభ్ర వాతావరణం, దుర్గంధపూరితంగా ఉండి విద్యార్థులు ఉపయోగించుకునే పరిస్థితులు లేవని, తక్షణమే స్కావెంజర్లను నియమించి విద్యార్థులు ఉపాధ్యాయులకు అసౌకర్యం కలగకుండా చూడాలని మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్టీయు అనంతగిరి మండల అధ్యక్ష, కార్యదర్శులు సాదె సురేష్, వాసంశెట్టి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరుణ విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రేమ, కరుణ, జాలి, దయ గుణాలను కలిగి ఉండాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, అధ్యాపకులు నాగరాజు, నర్సింహారావు, లక్ష్మణ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# సన్నిధానంలో స్వాములకు అన్నదానం



కోదాడ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబులు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా అయ్యప్పలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, గురుస్వామి రంగారావు, మోహన్ పాల్గొన్నారు.

# నరసింహావతారంలో పర్ణశాల రామయ్య



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రస్వామి వారు శనివారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా శ్రీస్వామి వారికి అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు నరసింహావతారం విశిష్టతను వివరించారు. తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారము నిడివి స్వల్పకాలికమైనా .. భగవానుని సర్వవ్యాపకతను తెలియజేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్న వారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తిని పొందుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన సీ.హెచ్.బంగారు లక్ష్మీ ఆధ్వర్యంలో రుక్మిణి కళ్యాణం - హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్చ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు వామనావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# గురప్ప వాగు బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

మునగాల, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామ శివారులో గురప్ప వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ లొడంగి సంజీవ్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్‌లు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనుల గురించి సదరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో గ్రామ ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయన్నారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో సాధ్యమైనంత తొ ందరలో పూర్తి చేయాలని గ్రామస్తుల తరపున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోల ఆంజనేయులు, కోట వెంకటేశ్వర్లు, ఆలీ, జిల్లేపల్లి వంశీ, సూపర్‌వైజర్ వీరన్న, నాగరాజు, సంపత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ను లారీ ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 16:



ద్విచక్ర వాహన్నాన్ని వెనుక నుంచి లారీ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట స్టేజీ వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన షేక్ మహిబెల్లి (53) పాలెం వద్ద ఉన్న వజ్రతేజ రైస్ మిల్లులో రోజువారి కూలీగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం మహిబెల్లి కూలీ పని కోసం రైస్‌మిల్లుకు వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి రాత్రి సమయంలో తన ద్విచక్ర వాహనంపై అయన తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ఇబ్రహీంపేట స్టేజీ వద్ద బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో అతనికి రెండు కాళ్లు విరిగిపోయి తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు గమనించి 108లో నల్లగొండలోని ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచనల మేరకు అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఉస్మానియా అస్పత్రికి తరలించగా అక్కడే చిక్సిత పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు కుమారుడు జానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహ్నా పోస్టుమార్టం చేసిన అనంతరం బంధువులకు అప్పగించారు. ఇబ్రహీంపేట స్టేజీ వద్ద తరుచూ ప్రమాదాలు : ఇబ్రహీంపేట స్టేజీ వద్ద తరుచూ ప్రమాదాలు చోటు చేసుకొని వాహనదారులు మృత్యువాత పడుతున్నారు. ప్రధానంగా 167,565 జాతీయ రమదారులు ఉన్న ఇబ్రహీంపేట స్టేజీ వద్ద ప్రమాదా సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు అరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఛలో ఢిల్లీ ధర్నాకు తరలి వెళ్లాలి

బీబీనగర్, డిసెంబర్, 16 ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుకమారి గణేష్ మాదిగ, ఊట్ల యాదగిరి, చింతల శంకట్, సురుపంగా సుగుణలు కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సం.రాల నుంచి మాదిగల రిజర్వేషన్ కోసం అనేక ఉద్యమాలను చేపట్టామన్నారు. హక్కుల సాధన కోసం చివరి పోరాటంలో భాగంగా ఛలో ఢిల్లీ ధర్నాను చేపట్టామని, అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార ్యక్రమంలో బండారి శ్రీనివాస్, మిరపకాయల బాల్‌నర్సింహా, సిలివేరు జంగమ్మ, స్వామి, బండారి మహేష్, క్రిష్ణ తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణం కోసం విరాళం అందజేత

బీబీనగర్, డిసెంబర్, 16 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ పున నిర్మాణం కోసం చైతన్యపురికి చెందిన భారత శివకుమార్-ధనలక్ష్మీ, నిహారిక, భారత మణెమ్మలు ఆలయ నిర్మాణం కోసం సమకూర్చిన రూ.50116లను శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. అదే విధంగా జిలుక పెల్లి నరసి ంహ కుమారులు జిలకపల్లి బసవరాజ్, సర్వేశ్వర్, లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులు సైతం తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.50116లను ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు, ధర్మకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ నరేందర్‌రెడ్డి, గ్రామస్తులు రాచమల్ల శ్రీనివాసులు, పురోహితులు రాజశేఖర్ శర్మ, ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్‌కుమార్ గుప్తా, కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, డబ్బీకార్ రాజేశ్వర్, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ సంజీవరెడ్డి, మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి, కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి,



బూరుగుపల్లి నరసింహా సాగర్, పొన్న లక్ష్మీనారాయణ, తమ్మలి ఇస్తారి యాదవ్, దేవులపల్లి హనుమాన్, సిల్వేరు భాను ప్రసాద్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్నదానంలో బాగాంగా శనివారం గుండెబోయిన అంజయ్య, పెద్దిరెడ్డి గోపాల్, గుండెబోయిన వెంకటేశం, బొప్పరబోయిన సతీష్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డా॥సుమన్ కల్యాణ్, పెద్దగోని రమేష్, అంతటి రాము, గుత్తికొండ సుదీర్, నాగరాజు, రాజేష్, సంపత్, కృష్ణ తదితరులున్నారు.

# విద్యార్థులకు దివీస్ పరిశ్రమ తోడ్పాటు ప్రశంసనీయం

చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:




ప్రభుత్వ పాఠశాలలు, గ్రామాల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం సమకూర్చిన సుమారు రూ. 3లక్షల విలువైన స్కూల్ బ్యాగులు, పాదరక్షలను శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. పేద ప్రజలకు దివీస్ పరిశ్రమ అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, విద్యాకమిటి చైర్మన్లు బత్తుల నర్సింహ్మాగౌడ్, బుస్సు మధుసూదన్, దివీసన సిఎస్ఆర్ ఇంచార్జిలు వల్లూరి వెంకటరాజు, ఎస్. సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


చిట్యాల, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



తాళాలు వేసి ఉన్న ఇంట్లో దొంగతనాలు చేసే అనుమానిత వ్యక్తి చిట్యాల రైల్వే స్టేషన్‌లో దిగినాడని పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవి తెలిపారు. ఇట్టి వ్యక్తి చిట్యాల పరిసర ప్రాంతాల్లో, చుట్ట ప్రక్కల గ్రామాల్లో దొంగతనం చేసే అవకాశాలు ఉన్నందున, అందరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లు అయితే చిట్యాల పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# ఎమ్మెల్యే వేములను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చిట్యాల రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



నకిరేకల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వేముల వీరేశంను మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకలు పాలెం రాజు గౌడ్, పాలెం నరేష్, గోపగోని సురేష్, మన్నె ప్రసాద్, వలిగొండ యాదగిరి తదితరులు శనివారం హైద్రాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# విజేతలకు బహుతుల అందజేత

చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త




కార్గిల్ విజయ దివాస్‌ను పురస్కరించుకుని పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు నార్కట్‌పల్లి హెల్త్ సూపర్‌వైజర్ బడుగు శ్రీరాములు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, కళాశాల కరస్పాండెట్ సిలివేరు ధనలక్ష్మీ, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, పూజ, యువరాజు, హర్షద, చైతన్య, సౌజన్య తదితరులున్నారు.

# ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి కోరారు. శనివారం కోదాడ మండలం చిమిర్యాల గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. 1960 హరిత విప్లవం తరువాత భారతదేశంలో చిరు ధాన్యాల సాగు, వినియోగం క్షీణించిందన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న వ్యవసాయ భూములలో కొద్దిపాటి భూములలో చిరుధాన్యాల సాగు చేపట్టా లని కోరారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు, అండు కొర్రలు, అరికలు, సామలు, జొన్నలు, సజ్జలు తదితర పంటల మెలకువలు, యాజమాన్య పద్దతులు వివరించడం జరిగింది. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలు తీసుకుంటే రోగనిరోధకశక్తి పెరుగు తుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం లేదన్నారు. రక్తపోటు ఉంటే అవి అదుపులో ఉంచుతాయన్నారు. అనంతరం నిర్వహించిన చిరుధాన్యాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ శైలజ, రైతులు శ్రీనివాసరావు, రామనాథం, సతీష్, శివారెడ్డి, లియాఖత్, వెంకటరమణ, కాశమ్మ, కేశవయ్య, నాగుల్‌మీరా పాల్గొన్నారు.




# అధిక పాలదిగుబడికి బహువార్షిక పశుగ్రాసం తప్పనిసరి

**కోదాడ రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రాష్ట్రీయ కెమికల్స్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఉచిత పశువైద్య శిబిరంను ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో గర్భకోశ వ్యాధుల పశువులకు గొడు మొత్తు పశువులకు చికిత్స చేశారు. దూడలకు నట్టల మందులు తాగించారు. రూ. 10 వేలు విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ అధిక పాల దిగుబడికి బహువార్షిక పశుగ్రాసాలను తప్పనిసరిగా సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ కెమికల్స్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ జిడి సీనియర్ మేనేజర్ ప్రవీణ్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ రాకేష్, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 26 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. 67 పశువులకు సాధారణ చికిత్స, 30 దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు.



# సైబర్ నేరాల దర్యాప్తులో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



సైబర్ నేరాల దర్యాప్తులో ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో సైబర్ మోసాలపై కేసుల నమోదు, దర్యాప్తుల అంశ ంపై సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో అభివృద్ధి చెందిన సాంకేతికతతో పాటుగా సైబర్ మోసాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయని డిఎస్పీ తెలిపారు. సైబర్ మోసాలు జరిగినప్పుడు పోలీస్ శాఖ స్టాండర్డ్ ఆపరేటర్ ప్రొసీడర్, ముఖ్య ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయాలని శిక్షణ నిర్వహించారు. రాష్ట్ర పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం అత్యంత ప్రణాళికను, దర్యాప్తు సాంకేతికతను అందించిందని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం నందు సైబర్ సెల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాల నివారణ పట్ల యువత, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, రాము, రాఘవులు, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ రవి, డివిజన్‌లోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# రబీలో డ్రమ్ సీడర్ విధానం

**మునగాల, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



రబీ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వరి సాగులో డ్రమ్ సీడర్ విధానంపై మొగ్గు చూపుతున్నారు. గ్రామాల్లో కూలీల కొరత, ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు డ్రమ్ సీడర్ ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు. ఈ పద్దతిలో 5-6 కెజిల విత్తనాలు ఎకరం సాగుకు సరిపోతాయన్నారు. పైరు కూడా ఏపుగా పెరగడంతో పాటు మొక్కకు మొక్కకు మధ్య దూరం ఉండి ఎలాంటి చీడ పీడలు ఆశించకుండా ఉంటుందన్నారు. రైతులు వరి సాగులో ఖర్చు తగ్గించుకోవడానికి డ్రమ్ సీడర్ విధానం ఉపకరిస్తుందన్నారు. రైతులందరూ వరి సాగులో మెళకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

# ఖానాపురంలో ఘనంగా కాటమయ్య బోనాల పండుగ

**అనంతగిరి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం కాటమయ్య బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ కుటుంబ సభ్యులతో కలిసి బోనాలు ఊరేగింపుగా వెళ్లి కాటమయ్య ఆలయంలో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలతో గ్రామాన్ని చల్లగా చూడాలని ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా కాటమయ్య బోనాల పండుగ వేడుకలు గ్రామం సుభిక్షంగా ఉండాలని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కాసాని రామయ్య, సంఘం సభ్యులు, మహిళలు, యువత పాల్గొన్నారు.






# ఆలయాల్లో ధనుర్మాస వేడుకలు

**నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

మండలంలోని వివిధ ఆలయాల్లో నేటి నుండి ధనుర్మాస వేడుకలు నిర్వ హించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. వచ్చే జనవరి 14 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర వ్రహించ నున్నారు. నడిగూడెం, సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం తదితర గ్రామాల్లోని శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో ఈ వేడుకల నిర్వహణకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. నిత్యం ఉదయాన్నే పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. సుప్రభాతం, కుంకుమ సహస్ర నామార్చన, తిరుప్పావై తదితర కార్యక్రమాలను నిర్వహిస్తారు. జనవరి 14న గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. ఈ మేరకు ఆలయ అర్చకులు వేడుకలను ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# ఆర్థిక సహాయం అందజేయాలని డిమాండ్

**నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

బిసిల్లోని 14 కులాల వారు లక్ష రూపాయల ఆర్థిక సహాయం మంజూరుకు దరఖాస్తులు చేసుకున్నందున నిధులు విడుదల చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. కొందరికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంజూరైంది. సదరు ఆర్థిక సహాయంతో చిరు వ్యాపారాలను చేపట్టేందుకు వీలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఆ తరువాత ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో రెండవ విడత ఆర్థిక సహాయం నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత ్వం అధికారంలోకి వచ్చినందున ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు. 14 కులాలకు చెందిన వందలాది మంది ఆర్థిక సహాయం నిమిత్తం దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి జాబితాలను ఆయా జిల్లా కలెక్టర్లకు అందజేశారు. కొంత కాలంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సహాయం మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**నడిగూడెం, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

మధ్యాహ్న భోజన పథక నిర్వహణలో భాగంగా బకాయిపడ్డ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. నెల వారీగా బిల్లులు చెల్లించకపోవడంతో ఏజెన్సీలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మూడు, నాలుగు మాసాలకొకసారి బిల్లులు చెల్లి స్తుండడంతో అప్పులు చేసి భోజన పథకాన్ని నిర్వహించాల్సి వస్తుందన్నారు. పెంచిన బిల్లులు కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. భోజన పథక కార్మికులకు గౌరవ వేతనం నెలకు రూ. 10 వేలు ఇవ్వాలన్నారు. అసంపూర్తిగా ఉన్న వంటశాలల నిర్మాణ పనులను పూర్తిగా వించాలన్నారు. పాఠశాలల్లో వంటశాలలు సంవత్సరాల తరబడి అసంపూర్తిగా ఉండడంతో భోజన పథక నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# కంఠమహేశ్వరస్వామి ఆశీస్సులు అందరికీ లభించాలి

**అనంతగిరి, డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

కంఠమహేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరికీ లభించాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్, కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెవిఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని ఖానాపురంలో కంఠమహేశ్వరస్వామి మూడవ వార్షికోత్సవ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పరమశివుడి ప్రతిరూపమే కంఠమహేశ్వరస్వామి అని తెలిపారు. కంఠమహేశ్వరస్వామి, సురమాంబ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. సంస్కృతి సంప్రదాయాలకు, గ్రామ దేవతలు, కుల దేవతలకు సంబరాలు జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రామయ్యగౌడ్, వీరయ్యగౌడ్, నాగేశ్వరరావుగౌడ్, వేల్పాద్రిగౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని జలబిందెలతో అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# ఆదివాసీలకు, గిరిజనులకు కష్టపడే తత్వం ఉంది

## -ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



మహబూబాబాద్,డిసెంబర్16,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆదివాసీలకు, గిరిజనులకు కష్టపడే తత్వం ఉందని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. శనివారం గిరిజన ఉద్యోగ, ప్రజావిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన గిరిజన ఎమ్మె ల్యేలు, మంత్రులకు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహబూ బాబాద్ నియోకవర్గ గిరిజన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మురళినాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయ నున్నారని ఆదివాసి గిరిజనులు కష్టపడి చదు వాలని సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచి ంచారు. ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం వలన ఒక తరం వెనుకబడిందని కాంగ్రెస్ హయా ంలో ప్రతి ఒక్క విద్యార్థికి, నిరు ద్యోగికి న్యాయం జరుగు తుందన్నారు. అతి త్వరలో మెగా డిఎస్సి, గ్రూప్ 2,3,4 పరీక్షల నోటిఫికేషన్‌లు ఇచ్చి పరీక్షలు నిర్వహించ నున్న ందున ప్రతి ఒక్కరు రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉన్నతస్థాయి చేరుకొని మీ తల్లిదండ్రులకు, జిల్లాకు, చదువు నేర్పిన గురువులకు, పేరు తీసుకరావాలని కోరారు. అనంతరం గిరిజన తెగలతో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు అల రించాయి.

# శిథిలమైన డ్రైనేజీలే సైడు కాల్వలు!

## - పదేళ్లలో పట్టించుకున్నోడు లేదు
## - ఇది పరకాల పురపాలక తీరు!

పరకాల- ప్రభాతవార్త:

పరకాల గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్నప్పుడు నిర్మించిన సైడు కాల్వలు శిథిలమై పోయాయి. టిడిపి పాలనలో, బిఆర్ఎస్ పాలనలోనూ రెండు ప్యాయాలు రాజ్యమేలిన నాయకులు చేసిందేమీలేదని స్థానికులు ఆరోప స్తున్నారు. పురపాలకంగా ఉన్నతిని సాధించిన పరకాల పట్టణం మురికి కూపంగా మారింది. పురపాలకులు రెండు పర్యాయాలుగా సైడు కాల్వలు నిర్మాణం ఒక్క రాయి కూడా పొందించిన దాఖలాలు లేవని అంటున్నారు. బినామీ పేర్లతో వేసిన సీసీ రోడ్లు రెండేళ్లకే శిథిలమైపోయాయి. ఆసిసి రోడ్లు వేయడానికి ముందే సైడు కాల్వలు నిర్మించాల్సి ఉందన్న విషయాన్ని విస్మరించాడు. డ్రైనేజీలలో నీరు పాలక ఆయా ఇండ్ల ముందే మురికి చెత్తను పురపాలక సిబ్బంది ఎత్తివేయడం విశేషం. దీంతో దోమలు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సీజనబుల్ వ్యాధులకు గురి చేస్తున్నాయని జనం చెబుతున్నారు. అలా ఇండ్ల ముందు వేసిన బురదకుప్పలను తొలగించడంలో పురపాలక సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం. డ్రైనేజీ వ్యవస్థ



సక్రమంగా లేదని కమీషనర్‌కు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అతను కేవలం ఒక రబ్బర్ స్టాంప్‌గానే మిగిలిపోయాడని గతంలో విపక్షాలు ఆరోపణలు చేశాయి.

**జ్వరపీడితుల్లో ర్లో శ్రీ జోహ....**

పరకాల పట్టణంలోని శిథిలమైన డ్రైనేజీలు పునర్నిర్మాణానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే పురపాలక వర్గంపై తగిన రీతిలో తగిన రీతిలో వ్యవహరించాలని కోరుతున్నారు. అసలే సీజనల్ వ్యాదులు ప్రస్తుత కాలంలో దోమలు నివారణ కోసం పురపాలకులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల జనం నిరసనాగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు

## - వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ సంబురాలను ఈ నెల 26న ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ



సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు, వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని అన్నారు. హనుమకొండలోని వెయ్యి స్థంబాల దేవాలయం నుండి పబ్లిక్ గార్డెన్ వరకు ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని, ఈ ప్రదర్శనకు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండల సదాలక్ష్మి, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునిగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్

ప్రభాతవార్త- బాలసముద్రం:




రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బాబు, ఈదురు వెంకన్న ఆధ్వర్యంలో మర్యాదపర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో ఎంప్లాయిస్ యూనియన్ ముఖ్య భూమిక పోషించిందని తెలియజేశారు.

# వదూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ నర్సంపేట రోడ్డులో గల పిడిఆర్ గార్డెన్‌లో పరకాల నియోజకవర్గం, సంగెం మండల జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి కూతురి వివాహ వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉద్యమ లక్ష్యాలను సాదించుకుందాం

## -జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్16,ప్రభాతవార్త



గతంలో 2014లో ఏర్పాటు చేసుకున్న ఉద్యమ లక్ష్యాలను ఈ ప్రజాప్రభుత్వం లో అందరి సమన్వయంతో సాదించుకుందామని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కొదండరాం అన్నారు. శనివారం మహబూబాబాద్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన హజరయ్యారు. ఈ సందర్భంగా తెజాసా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డోలి సత్యనారాయణ, పిల్లి సుధాకర్‌ల ఆధ్వర్యంలో కోదండరాంను ఘనంగా సన్మానించారు. ఆర్టీసి జెఎసి పి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. విద్యారంగం, ఉపాద్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. ప్రభుత్వ భూమిలో వికలాంగులు వేసుకున్న గుడిసెలకు రక్షణ కల్పించి పట్టాలు అందజేయాలని ఎం.ఆర్‌పిఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య వికలాంగుల తరుపున పాషా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెజాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, నాయకులు ఆరుద్ర పరమాత్మచారి, ఖాజాపాషా, మల్లయ్య, విష్ణువర్ధన్, పొక్కుల సదానందం, శ్రీనివాస్, బిక్షపతి, సాత్విక్, పిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లలిత్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





జనగామ జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థల)గా శనివారం పర్మర్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్ ఐఏఎస్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను మర్యాద పూర్వ కంగా కలిసి పూలబోకే అందచేశారు. బాధ్యతలు స్వీకరించిన నూతన అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ లలిత్‌కుమార్ ఐఏఎస్ ను ప్రత్యేక కలెక్టర్ సుహాసిని, డీఆర్‌డీవో పీడీ మొగులప్ప, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఈవో కె.రాము, సీపీఓ ఇస్మాయిల్, డీఏఓ వినోద్, డీపీఆర్‌ఓ రాజేంద్రప్రసాద్, ఏపీడీ నూరుద్దీన్ తదితరులు కలిసి అభినందనలు తెలియచేశారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండలం లోని మహ్మ దాపురం గ్రామానికి చెందిన తొట్ల మల్లయ్య అదే గ్రామానికి చెందిన కొండ్లె సాంబలక్ష్మి, మారెల్లి రాదమ్మ ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుం బాలను నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం పరామర్శించి ఓదా ర్చారు. ఎలా మృతి చెందారని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ పరా మర్శలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీని వాస్‌రెడ్డి, మల్లంపల్లి సర్పంచ్ చుక్క రమేష్, నాయకులు కామ శోభన్‌బాబు, తోట్ల కుమార స్వామి, సౌడారపు సారంగపాణి, ద్యాగం రాజేందర్, ప్రకాష్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్లపై సిపి ప్రత్యే
క నజర్

## అర్ధరాత్రి వేళ పోలీసు స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

## పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరుపై ఆరా

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషన్లపై వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ప్రత్యేక నజర్ సారించారు. అర్ధరాత్రి సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించేందుకు గాను అర్ధరాత్రి సమయంలో గీసుకొండ, సంగెం పోలీసు



స్టేషన్లను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్ భవనాన్ని కూడా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు రాత్రి విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను కమిషనర్ ఆరా తీశారు. అలాగే పెట్రోలింగ్ వాహనం పనితీరును కమిషనర్ పరిశీలించడంతో



పాటు రాత్రి సమయాల్లో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు పెట్రోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఇకపై రోజు వారి పోలీసింగ్ అధికారులు దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో అధికారులు, సిబ్బంది పోలీసు స్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, రాత్రి సమయాల్లో పెట్రో వాహనాలు విని యోగిస్తూ ముమ్మరంగా పెట్రోలిలంగ్ నిర్వ హించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే స్థానికంగా ముందస్తుఉ సమాచారాన్ని సేక రించాల్సిన బాధ్యత సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బందిపై ఉందని, విధుల్లో అలసత్వంతో వ్యవహరించ వద్దని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసు స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పోలీసు స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ౖజాఖిస్న్ణీ లెటన్ఞ ఖిశిరిజే చైరీర్జ్ట్ల్రెహో

డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బందితో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ సమావే శమ య్యారు. పోలీసు కమిషనరేట్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా డిస్ట్రిక్ట్ గార్డ్స్ సంబంధించిన వ్యక్తిగత, శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ స ందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో డిస్ట్రిక్ట్ గార్డ్స్ పనితీరు బాగుందని, ఇదే రీతిలో రాబోయే రోజుల్లో కొనసాగించాలన్నారు. ఈ విభాగంలో పని చేసే సిబ్బంది ప్రతిరోజు వ్యాయామాన్ని చేస్తూ దేహదారుఢ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా సిబ్బందికి ఏదైనా వ్యక్తిగత సమస్యలు ఉంటే తమ తోటి సిబ్బంది లేదా అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ లక్ష్యం వైపు సాగిపోవాలని కమిషనర్ సూచించారు. రాబోయే రోజుల్లో కీలక మైన సమయాల్లో డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బంది సహ కారాన్ని వినియో గించు కోవడం జరుగు తుంద న్నారు. సిబ్బంది సంక్షేమం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ



కనబర్చడం జరుగు తుందని పోలీసు కమిషనర్ తెలిపారు. ఈ సమా వేశంలో క్రైమ్స్ డిసిపి ముర ళీధర్, అదనపు డిసిపి సంజీవ్, ఏసిపిలు రమేష్, నాగయ్య, ఆర్ఐలు శ్రీనివాస్, స్పజ్జన్‌రాజు, శ్రీధం తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ

ప్రభాతవార్త- బాలసముద్రం:

రాత్రి సమయాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు పరిశీ లించేందుకు గాను అర్ధరాత్రి సమయంలో గీసుగొండ, సంగెం పోలీసు స్టేషన్లో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝూ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో పరిసరాలను పరిశీ లించడంతో పాటు, పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను పోలీస్ కమీషనర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు రాత్రి విదులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమీషనర్ ఆరాతీశారు. అలాగే పెట్రోలింగ్ వాహనం పనితీరును పోలీస్ కమీషనర్ పరిశీలించడంతో పాటు రాత్రి సమయాల్లో సిబ్బంది నిర్వహించాల్సిన విధులు పెట్రోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. ఇకపై రోజువారి కార్యకలాపాలపై పోలీస్ అధికారులు దృష్టిపెట్టాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో అధికారులు, సిబ్బంది పోలీస్టేషన్‌లో అందుబాటులో ఉండాలని, రాత్రి సమయాల్లో పెట్రో వాహనాలను వినియోగిస్తూ ముమ్మరంగా



పెట్రోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని, అలాగే స్థానికంగా ముందస్తు సమచారాన్ని సేకరించాల్సిన బాధ్యత సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు, సిబ్బందిపై ఉందని విధుల్లో అలసత్వంతో వ్యవహరించవద్దని, నిరంతరం అప్రమత్తంగానే ఉండాలని, పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని పోలీస్ కమీషనర్ సిబంధిత అధికారులను ఆదేశించారు.

# ఓటరు జాబితా సమగ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలి

మొదటి పేజి తరువాయి :

సంఘము ఆదేశాల ప్రకారం ఓటర్ల జాబితా పకడ్బంధీగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేయడంతో పాటు పద్దెనిమిది సంవత్సరాలు పూర్తయిన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బీఎల్వోలు అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, నూతన ఓటర్ల నమోదు, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు ఫోటో గుర్తింపు తదితర వివరాలు సమంగ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన పలు విషయాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ రాధికగుప్తా, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, హనుమకొండ ఆర్డీవో రమేష్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సెలక్షన్స్

ప్రభాతవార్త- సుబేదారి:

ఆదివారం హనుమకొండ జేఎస్ఎస్ గ్రౌండ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని కావున ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారులు సమయాపాలన పాటించి క్రీడా ప్రాంగణంలోకి చేరుకోవాలని మంచి ప్రతిభ కనబరిచి క్రీడాకారులు ఈ నెల 24, 25వ తేదిల్లో హైదరాబాద్‌లోని హెచ్ఐఎల్ గ్రౌండ్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపిక ప్రక్రియను ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సెక్రటరీ బీ.వీరన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

## వరంగల్ తూర్పు


# బిఆర్ఎస్‌లో ముసలం

### బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైంది. బిఆర్ఎస్ పార్టీకి, అలాగే తూర్పు మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు అంత్యంత విధేయులుగా ఉన్న 24వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పందికొండ శివరాజ్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి.సద్దాం, రాష్ట్ర విక లాంగుల ఫోరం అధ్యక్షుడు ఎండి. అజీమ్, డివిజన్ రజక ప్రెసిడెంట్ చాగంటి ఓంప్రకాశ్‌తో పాటు వీరి అనుచర వర్గంతో కలిసి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధరావు దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొండా దంపతులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతో తామంతా భంగ పడ్డామన్నారు. గత కొన్ని ఏండ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమకు ఎటువంటి న్యాయం జరగలేదని, కనీసం స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా తమను పట్టించుకునే పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డివిజన్‌లో తమను నమ్ముకున్న వాళ్లకు కూడా



డివిజన్ నాయుకులైన తాము ముఖం చాటేసే పరిస్థితి నెలకొందని వారు వాపోయారు. వారి ఆవేదన విన్న కొండా దంపతులు తాము ఎల్లపుడు మీకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారని అధ్యక్షులు శివరాజ్, అజీమ్ తెలిపారు.

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అడీషనల్ కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



హనుమకొండ జిల్లా అడీషనల్ కలెక్టర్ రాధిక గుప్తా శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అడీషనల్ కలెక్టర్ రాధికగుప్తా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలెక్టర్ చాంబర్‌తో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా సమావేశమయ్యారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జి, డిఈర్డావో శ్రీనివాస్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచాచలను అందించారు. బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తాను పలువురు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే బిల్లులు చెల్లింపులు

మొదటి పేజి తరువాయి :

జరుపుతాయని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బల్దియా పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణాలు పూర్తి అయిన పలు అభివృద్ధి పనులు బిల్లుల చెల్లింపుల కోసం హన్మకొండ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి స్వయంగా కమిషనర్ క్షేత్రస్థాయిలో నిర్మాణాలు సిబ్బందితో కలిసి టేపుతో కొలతలను వేయించి నాణ్యతను పూర్తిస్థాయిలో పరిశీలించిన ఘనత





బల్దియా చరిత్రలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకే దక్కుతుంది. ఇందులో భాగంగా హన్మకొండ బాలసముద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో నిర్మించిన సిసి రోడ్డు పనులు నంది హిల్స్ సమీపంలో కల్వర్టు, డ్రైన్ పనులు, శాయంపేటలో డ్రైన్ నిర్మాణ పనులను ప్రెసిడెన్సీ స్కూల్ సమీపంలో డ్రైన్, గోకుల్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి అగ్రిమెంట్‌లో పేర్కొన్న నిబంధనల మేరకే పనులు పూర్తి చేశారో పరిశీలించారు. అలాగే నగరంలోని వివిధ బడా భవనాల నిర్మాణాల అనుమతులు కోసం టిఎస్ బిపాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో వాటికి అనుమతులు మంజూరు చేయడం కోసం హన్మకొండ ప్రాంతంలో బాలసముద్రం, ప్రశాంత్ నగర్, నంది హిల్స్, హసన్ పర్తి, బీమాం, నయిం నగర్, ప్రాంతాల్లోనూ క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. అంతకు ముందు బాల సముద్రంలో గల క్వాలిటీ కంట్రోల్ కార్యా లయంను సంద ర్శించిన కమిషనర్, శిక్షణ కలెక్టర్‌కు ఇంజనీరింగ్ అధికారులు క్వాలిటీ నిర్ధారణ తీరును వారికి వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట డిఈ సంతోష్‌బాబు, టౌన్ ప్లానింగ్ అధికారులు బషీర్, సుష్మ, ఏఈలు



కార్తీక్‌రెడ్డి, ఆజ్మీరా శ్రీకాంత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అనిల్ ఉన్నారు.

# బూత్ లెవల్ అధికారుల విధులు అంశాలపై శిక్షణ

మొదటి పేజి తరువాయి :



హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఓటరు నమోదు మార్పులు, చేర్పులు బూత్ లెవల్ అధికారుల విధులు తదితర అంశాలపై శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏఎల్ఎంటీఎస్‌కు శిక్షణ ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారి పాత్ర, విధుల బాధ్యతల గురించి శిక్షణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్రం ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం అసెంబ్లీ స్థాయి మాస్టర్ల ట్రైనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో బూత్‌స్థాయి అధికారి ఓటర్‌గా నమోదు చేయడానికి, మార్పులు చేర్పుల గురించి ఏ యే ఫారాలు నింపాలి, గృహసందర్శన సమయంలో ఓటరు నమోదు తీసుకోవాల్సిన ధ్రువపత్రాలు ఏమీ అవసరం, మార్పులు, చేర్పులకు ఏ ఫారం వాడాలి అనేదానిమీద శిక్షణ ఇచ్చారు. బూత్‌స్థాయి అధికారి గురించి కొన్ని ముఖ్యమైన వివరాలు తెలిపారు. ప్రజాప్రతినిధ్యం చట్టం 1950లోని 13ది(2)క్రింద ఈ సబూత్‌స్థాయి అధికారులను ప్రభుత్వ, సెమీ గవర్నమెంట్, స్థానిక సంస్థల నుంచి నియమించాలని, క్షేత్రస్థాయిలో బూత్‌స్థాయి అధికారి ఎన్నికల కమిషన్ యొక్క ప్రతినిధిగా వ్యవహ రిస్తారన్నారు. ఈ అధికారులు తనకు కేటాయించిన పోలింగ్ ప్రాంతానికి సంబంధించిన ఫీల్డ్‌లో ఉన్న వాస్తవిక సమాచారం సేకరణ, పౌరుల నుంచి రిజిస్ట్రేషన్ ఫారాలు సేకరణ, రివిజన్ ప్రాసెసింగ్ వంటి కార్యక్ర మాలు చేస్తారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన విషయాల్లో స్థానిక ప్రజలకు మార్గదర్శిగా తత్వవేత్తగా, స్నేహితుడిగా వ్యవహరి స్తారన్నారు. సమాచార సేకరణ వెరిఫికేషన్, అర్హులైన ఓటర్లు చనిపోయిన ఓటర్లు గుర్తించడం అక్కడికి కొత్తగా నివసించడానికి వచ్చిన ఓటర్లు అందరి సమాచారాన్ని ఎన్నికల యొక్క మొత్తం పర్యవేక్షణ బీఎల్ఓ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌తో కలిసి బాధ్యత వహిస్తారని, ఒక స్మార్ట్ బీఎల్‌డీవో ఫారాలు ఇతర సమాచారం సబ్‌మీట్ చేయడానికి బీఎల్ఓ యాప్ వాడుతారని తెలిపారు.

**గి ఎఈఃబ ంహేఒక్రే జ్ఞ్రరి' చ్ఛ్లిి..:**

చెక్‌లిస్ట్ లేదా ఫారం ఫీల్డ్ వెరిఫికేషన్, ఏశ్యూర్డ్ మినిమం ఫెసిలిటి/ఎక్స్టెండెడ్ మినిమం ఫెసిలిటీ సమాచార సేకరణ, పోలింగ్ కేంద్రాల యొక్క జీఐఎస్ కోఆర్డినేట్స్‌ను క్యాప్చర్ చేయడం, పోలింగ్ కేంద్రాల యొక్క ఫోటోలు అప్‌డేట్‌చేయడం, ఫారాలు సబ్మిట్ చేయడం, చిరునామాల్లో లేనివాళ్ల చిరునామాలు మారిన వాళ్ళు, చనిపోయిన వారి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, మాస్టర్ ట్రైనర్లు సురేందర్‌రెడ్డి, కోటయ్య, రామరాజు, జితేందర్‌రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలి

*మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్16,ప్రభాతవార్త*

విద్యార్థుల ప్రగతిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం మండలం లోని ముడుపుగల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిని పరిక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సామాజిక దృక్పధాన్ని ప్రోత్స హించా లన్నారు. ప్రతి ఇంట్లో ప్రతి విద్యార్థికి ఒక రీడింగ్ కార్నర్ ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు తల్లిదండ్రు లతో కమ్యూనికేషన్ ఉండాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించా లన్నారు. విద్యార్థులను ఇతరులతో ఎప్పుడు పోల్చి చూడ కూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఎసిజిఈ మందుల శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి గురించి తల్లిదండ్రులు నిత్యం తెలుసుకోవాలన్నారు. సమా వేశానికి అధికసంఖ్యలో తల్లిదండ్రులు హాజరుకావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రాథమిక దశలో విద్యాపునాది గట్టిగా ఉండా లంటే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళ్ళెం వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపాధ్యాయులు వై.యాకయ్య, జి.ప్రసాదరావు, టి.సునిత, ఇద్దయ్య, ఆఫీస్ సబార్డినేట్ అనిత, విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**- సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తా**

**- అడిషనల్ కలెక్టర్ సుహాసిని**

*జనగామ టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :*



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జనగామ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ నుంచి గాయత్రి ఫంక్షన్‌హాల్ వరకు నిర్వహించే ఈ ర్యాలీని జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.సుహాసిని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ సుహాసిని మాట్లాడుతూ మీరు వికలాంగులు కాదని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. అదేవిధంగా ఇటీవల ధర్మకంచ స్టేడియంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని అభినందించి బహుమతులను అందచేశారు. అనంతరం జిల్లా సంఘం కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జనగామ ఆర్డీవో మురళీకృష్ణ, డీఆర్‌డీవో ముగులయ్య, జనగామ ఎంపీపీ కళింగరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రవీందర్, డీఎస్‌వో రోజారాణి, జనగామ ఎస్ఐ శ్వేత, జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, డీసీపీవోలు రమాదేవి, ఫ్లోరెన్స్, దివ్యాంగుల కమిటీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప భారత్ యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్**

*ములుగు, డిసెంబర్ 16, ప్రభాతవార్త :*

కే ం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజలలోకి తీసుకెళ్లేందుకు వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ అన్నారు. ములుగు గ్రామ పంచాయతీ వద్ద శనివారం ఈ నెల 16 నుండి 2024 జనవరి 25 వరకు చేపట్టనున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, ఆయుష్మాన్ భారత్, సాధికారతపై మహిళలకు భరోసా ఆత్మ నిర్భర్ భారత్ పిఎం జన్‌ధన్ మొదలగు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చేరువ చేయడంలో భాగంగా చేపట్టిన హమార సంకల్ప్ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా జిల్లాకు రెండు ప్రచార వాహనాలు చేరుకున్నాయని , నాలుగు వాహనాలు డిసెంబర్ 16 నుండి 2024 జనవరి 25 వరకు ప్రతి రోజు జిల్లాలోని రెండు వాహనాల ద్వారా నాలుగు గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎంపీడీఓలు వార్త పూర్వకంగా రూపొందించి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులకు ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, వార్డు సభ్యులకు, మండలం పరిధిలోని ప్రజా ప్రతినిధులకు



లిఖిత పూర్వకంగా తెలుపాలని సూచించారు. సంబంధిత శాఖలకు సంబంధించిన అవగాహన కార య్రక్రమాలలో ఆయా శాఖల అధికారులు కార్యక్రమానికి హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాల గురించి తెలియజేయాలని అన్నారు. గ్రామాలలో విధులను సక్రమంగా నిర్వహించి, అద్భుత ప్రగతిని కనబరిచిన క్షేత్ర స్థాయి సిబ్బందిని గుర్తించి వారిని సన్మానించాలని తెలిపారు. వాహనం గ్రామానికి చేరుకొని తిరిగి వెళ్లె వరకు పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించేలా చూడాలని అడిషనల్ కలెక్టర్ డి. వేణు గోపాల్ పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రాజ్ కుమార్, ఎంపీడీ బాలస్వామి, ఎస్‌బిఐ ములుగు బ్యాంకు మేనేజర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురవుతున్న భూదాన్ భూములు


## చేతులు మారి వెంచర్లుగా భూదాన్ భూములు

## బిఆర్ఎస్ హయాంలోనే తతంగం

## పాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని చెప్పే అధికారులే

## రియల్టర్లకు అండగా నిలిచిన వైనం





**చింతపల్లి, 16డిసెంబర్, ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలోని 247 సర్వే నెంబర్లో భూదాన్ భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతతో చేతులు కలిపి గత పాలకులు అధికారంలో ఉండటంతో పలువురు రిల్టర్లు అధికారుల అండదండలతో రికార్డులనే తారుమారు చేశారు. ఆచార్యవినోభాబే మండలంలో పర్యటించిన సందర్భంలో కొందరు పేద రైతులకు భూములను దానంగా ఇచ్చారు. ఇందులోభాగంగా సర్వే నెంబర్ 247లో సుమారు పది ఎకరాల భూమిని పేదలకు పంచారు. ఈ సర్వేనెంబర్లో భూదాన్ భూములు ఉన్నాయని ధరణి వెబ్సైట్లో కనిపించకుండా నిషేదిత జాబితాలో చేర్చారు. ధరణి ప్రవేశపెట్టక ముందే ఐదారేళ్ల క్రితం ఈ సర్వే నెంబర్లోని 2ఎకరాలను మరొకరికి అమ్మేందుకు యత్నించారు. కానీ రెవెన్యూ రికార్డుల్లో భూదాన్ భూములుగా నమోదు కావడంతో క్లియరెన్స్ ఇచ్చేందుకు అప్పటి తహసీల్దార్ ఒప్పుకోలేదు.దీంతో పలువురు రైతులు కోర్టును ఆశ్రయించారు.అప్పటినుంచి ఈ వివాదం పెండింగ్లో ఉంది. తాజాగా ఈ భూములను కాజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించిన రియల్టర్లు గత బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల అండదండలతో రెవెన్యూ ఆఫీసర్లు ఒప్పుకోకపోవడంతో రియల్టర్లు తమ పలుకుబడిని ఉపయోగించి ఈ సర్వే నంబర్ గురించి సిఐసెల్లో ఎంక్వైరీ చేయించారు. భూదాన్ భూములు ఉన్నాయని చూపిస్తున్నా... వాటికి సంబంధించిన సర్వే నంబర్ సిసిఎస్ఏ రికార్డుల్లో లేకపోవడంతో పథకం ప్రకారం అక్కడి నుంచి నోఅబ్జక్షన్ సర్టిఫికెట్ తెప్పించారు. దీని ఆధారంగా ఫైల్ను చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంనుండి కలెక్టర్కు పంపారు. సిసిఎల నుంచి ఎన్ఓసి ఉండటంతో 247 సర్వే నెంబర్లో రిజిస్ట్రేషన్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఆ భూముల్లో రియల్టర్లు భారీ స్థాయిలో వెంచర్లు చేశారు. హైద్రాబాద్ నాగార్జున సాగర్ ప్రధాన రహదారి కూడలి ఆనుకుని ఉన్న కుర్మేడులో ప్రస్తుతం ఎకరం భూమిరూ.3కోట్లు పలుకుతోంది. దాదాపు రూ.20కోట్ల విలువైన భూదాన్ భూములు రైతులను మభ్యపెట్టి తక్కువ ధరలకు కొనుగోలు చేసి కొందరు రియల్టర్లు కోట్లు గడిస్తున్నారు. ఈ తతంగం ఈంతా నియోజకవర్గం స్థాయి మాజీ ప్రజా ప్రతినిధి అండదండలతోభూదాన్ భూములు వెంచర్లు చేసి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి భూముల్లో ప్రజలు పాట్లను క్రయ విక్రయాలు చేసి మోసపోవద్దని పలువురు సూచిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భూదాన్ భూములలో అక్రమ వెంచర్లు తొలగించి ప్రభుత్వ ఖజానాకు గండికొట్టకుండా రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరతున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీచెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చ కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ఉద్యమం విద్యార్థి లోకం నడిపించాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త** ఎంజియు సోషల్ వర్క్ శాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "సుస్థిర భవిష్యత్తు కొరకు పర్యావరణ కార్యాచరణ" అంశంపై ఒకరోజు సెమినార్ నిర్వహించారు.ఆర్ట్స్ కళాశాల ప్రిని ్సపాల్ కే.అరుణప్రియ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన వక్త ఆచార్య డి.వి.రెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్ఐటి బెంగళూరు వారు మౌళిక సదుపాయాలు పర్యావరణంపై ప్రభావం అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహితమైన మౌళిక వసతుల రూపకల్పనకు మరిన్ని ప్రయోగాలు జరగాల్సిన అవసరం ఉంది అన్నారు.మౌళిక సదుపాయాల రూపకల్పన దేశాభివృద్ధి ప్రగతిని నిర్దేశిస్తున్నప్పటికీ పర్యావరణంకి హాని సైతం అదే స్థాయిలో కారకంగా మారుతున్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు.ఈ రంగంలో మెరుగైన పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రతినిధి శ్రీ ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి లోకం ఈ ఉద్యమాన్ని ముందుకు నడపాలని సూచించారు.స్థానిక పర్యావరణ వేత్త ఉద్యమకారుడు మిట్టపల్లి సురేష్ మాట్లాడుతూ పర్యావరణహిత ఇతమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు.పర్యావరణహితమైన వస్తువులను వాడటం ప్రోత్సహించడం అవసరమన్నారు.విశ్వవిద్యాలయాలలో ఆటువంటి మార్పులకు వేదికలై సమాజానికి ఒక దిక్సూచిగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ హెడ్ డా॥నవీన్ కుమార్, డా॥శ్యాంసుందర్, నవీన్ కుమార్, సైదిరెడ్డి, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త** ఈ నెల 17న ఎఐటియుసి, సిఐసి హెల్త్ క్యాంపు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ శిబిరంలో ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికులు, ఇతర నిర్మాణ కార్మికులు, సంక్షేమ బోర్డులోని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరూ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుండి నిర్వహించే మెగా హెల్త్ కా ్యంపును సద్వినియోగం చేసుకుని కార్మికులంతా ఆరోగ్యంగా ఉండాలన్నారు. బివోసి కార్డు ఉన్న వారికి మాత్రమే క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ రంగ కార్మిక నాయకులు షేక్ జానీ, రేపూరి వెంకటాచారి, గుంజ నాగరాజు, మల్లయ్య, పొదిల సైదులు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



# నైతిక విలువలతోనే జీవన నైపుణ్యాలు

**కోదాడ రూరల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త** తేజ విద్యాలయంలో శనివారం జీవన నైపుణ్యాల మెరుగులో నైతిక విలువల పాత్ర అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరులోని ఇస్కాన్ ప్రచారకులు నవీన్‌కుమార్, సమీర్‌లు, తేజ ఆకడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ వేణుగోపాలరావులు పాల్గొన్నారు. ప్రచారక్ నవీన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంచుకోవాల న్నారు. నైతిక విలువలతో కూడిన విద్య జీవన నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. ప్రచారక్ సమీర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో పిల్లల ఆలోచనా విధానం సత్ప్రవర్తనతో కూడి ఉంటే మరింతగా జీవన నైపుణ్యాలు అలవడతాయన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్ర, జాతీయ స్థాయి లో బహుమతులు గెల్చుకున్నవిద్యార్థులకు బహుమతులను ప్రధానంచేశారు.



# సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

**కోదాడ టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త** కోదాడ పట్టణ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ చిట్టాబత్తిని సుబ్బరామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఆయన 14వ వర్ధంతి సందర్భంగా రాజీవ్‌చౌక్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బరామయ్య కోదాడ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌గా, కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ట్రస్టు బోర్డు సభ్యులుగా సేవలందించారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించారు. నేటి తరం నాయకులు సుబ్బరామయ్యను ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వరప్రసాద్, నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు సతీష్, బషీర్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# సైదులు మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త:**



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన రాజపాక సైదులు అనారోగ్యంతో ఆకాల మరణం చెందగా వారి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా క్రీడా పోటీలు

**భువనగిరి ప్రభాతవార్త:**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా శనివారం 10 నుండి 16 సంవత్సరాలలోపు పిల్లలకు, 17 నుండి 35 సంవత్సరాముల పైబడిన స్త్రీ, పురుష దివ్యాంగులకు రన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్పుట్ మొదలైన ఆటల పోటీలను జిల్లా మహిళ శిశు దివ్యాంగలు, వయోవృద్ధుల సంక్షేమ అధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా జిల్లా సంక్షేమ అధికారి జి.అన్నపూర్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివ్యాంగుల వ్యక్తులు క్రీడలలో పాల్గొనే హక్కును గుర్తించి దివ్యాంగులకు క్రీడా ప్రోత్సాహం, అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్వహిస్తుంది. వైకల్యం గల వ్యక్తులందరిలో దాగివున్న ప్రతిభను, సామర్థ్యాన్ని వెలికితీయుట కొరకు క్రీడలు సహకరిస్తాయని, వైకల్యం గల వ్యక్తులకు వారి వారి వైకల్యాన్ని బట్టి క్రీడలను నిర్వహించామని తెలిపారు. ఎక్సైజ్ సూపరెండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ.. ఆటలు ఆడటం వల్ల మానసిక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరాజ్యం రేఖల(సీడీపీఓ) భువనగిరి, కార్యాలయ సూపరెండెంట్ జి.శశికళ, కార్యాలయం 12 మంది పీఈటీలు, దివ్యాంగ సఘాల వారు, దివ్యాంగ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.





## దేవాదాయ శాఖ ఈవో నరేందర్ రెడ్డి అవినీతిపై చర్యలు కై కలెక్టర్‌కు వినతి

**భువనగిరి ప్రభాతవార్త:**
గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న దేవాలయాలలో జరిగిన అవినీతిపైన, దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న దేవాదాయ శాఖ ఈవో నరేందర్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా ఇక్కడనే కొనసాగుతూ భువనగిరి పట్టణంలో దేవాలయాలలో అనేక అక్రమాలు పాల్పడుతూ ముఖ్యంగా గంజ్ ధర్మశాలలో సీతారామా ంజనేయ స్వామి గుడి ఉందని, గుడి లేకున్నా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ భువనగిరి కిసాన్ సాగర్ చెందిన గంగు జగదీష్ శర్మకి గంజ్ ధర్మశాలలో నిత్యం దూపదీప నైవేద్యాలు చేస్తున్నట్లు గవర్నమెంట్ నుండి 28వేల వేతనం ఈవో నరేందర్ రెడ్డి గవర్నమెంట్ నుండి చేస్తున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. కానీ ధర్మశాలలో ఎలాంటి గుడి లేదు. ఎన్నో ఏళ్లుగా ధర్మశాల శిథిలావస్థలో ఉన్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయిన తర్వాత కూడా యాదాద్రి భువనగిరి జిల్లాలోని దేవాలయాలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఉన్న పాలకమండలి కమిటీ పీరియడ్ అయిపోయిన రెండు మూడు సంవత్సరాలు గడిచిపోయినప్పటి కూడా అట్టి కమిటీ సభ్యులతో దేవాలయాలకు సంబంధించిన లావాదేవీలు నడిపించుకుంటూ ఆ కమిటీలను కొనసాగిస్తున్నారని ఫిర్యాదులో వివరించారు. పట్టణంలోని గాంధీనగర్‌లో సంతోషిమాత ఆంజనేయ స్వామి దేవాలయాలలో పనిచేసే పూజారులకు సంతోషిమాత పూజారికి ఎండోమెంట్ నుండి 60 వేల వేతనం తీసుకుంటున్నారు. అలాగే ఆంజనేయ స్వామి గుడిలో ఉండే పూజారి నెలకు 30వేలు వేతనం ఎండోమెంట్ నుండి తీసుకుంటున్నారు. సంవత్సరం మొత్తం కలిపి ఈ రెండు గుళ్ళపైన ఒక రూ.లక్ష ఆదాయం లేకున్నా ఈవో నరేందర్ రెడ్డి, అక్రమాల వల్ల జారుల దగ్గర లంచాలు తీసుకుని ఎండోమెంట్ పరిధిలో ఈవో నరేందర్ రెడ్డి జీతాలు ఇప్పిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు వడిచర్ల శరత్ యాదవ్, దాసరి మధు, నరేష్, శ్రీధర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

**మ ర్రిగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**
2024, జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ బి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 2023 ముసాయిదా ఓటర్ జాబితా ప్రత్యేక సారాంశ సవరణ ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నిల దృష్ట్యా 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్‌గా నమోదు చేయించుకోవాలన్నారు. ఓటర్ జాబితా రూపకల్పన పకడ్బందీగా ఉండాలని, అందుకు బిఎల్‌వోల పాత్ర కీలకమన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగేలా అధికారులు, రాజకీయ నాయకులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీలా ్దర్ బి. శ్రీనివాసులు, డిటి తారకరామన్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌నాయక్, ఆర్ఐ బషీరుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, కోశాధికారి కొట్టం శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, బిజెపి జిల్లా నాయకులు లింగం స్వామి, బోయపల్లి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సరఫరా చేయడం చట్టరీత్యా నేరం




**తుంగతుర్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
గంజాయ సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోలీస్ బ్రహ్మమురారి అన్నారు. శుక్రవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంగతుర్తి ఎంపిడిఓ ఆఫీస్ గ్రౌండ్‌లో ఒక వ్యక్తి అనుమానస్పదంగా తిరుగుతూ గంజాయి తాగుతున్నాడని సమాచారం రాగా అట్టి వ్యక్తిని పట్టుబడి చేసి విచారించగా కడారి గణేష్ విద్యార్థి కొత్తగూడెం, తుంగతుర్తి మండలాని చెందిన వ్యక్తి అన్నారు. ప్రస్తుతం తుంగతుర్తి గ్రామం, మండలం అని తెలిపారు. కడారి గణేష్ అప్పుడప్పుడు హైద్రాబాద్‌కు వెళ్లి వచ్చే సమయంలో గంజాయి త్రాగుట అలవాటు అయినది. అప్పటి నుండి హైద్రాబాద్ వెళ్లి దూలిపేట ఏరియాలో గుర్తు తెలియని వారి వద్ద గంజాయి కొనుక్కుని వచ్చి ఎవ్వరికి తెలియకుండా దాచుకుని ఇంట్లో ఎవరికి తెలియకుండా దాచుకుని తన ఇంట్లో ఎవరికి అనుమానం రాకుండా గంజాయి త్రాగు చుండేవాడు. శుక్రవారం ఉదయం హైద్రాబాద్‌కు వెళ్లి దూల్‌పేట ఏరియాలో గుర్తు తెలియని వారి వద్ద పావు కిలో గంజాయిని రూ.1000లకు కొనుక్కుని తుంగతుర్తికి వచ్చినాడు. సాయంత్రం తుంగతుర్తి ఎంపిడిఓ కార్యాలయంలో గ్రౌండ్‌లో ఎవ వ్వరూ లేనిది గమనించి కడారి గణేష్ వద్ద ఉన్న గంజాయి త్రాగుదామని ఉండగా పోలీస్ వారు అనుమానించి పట్టుకున్నామని తెలిపారు. జేబులో ఉన్న గంజాయి ప్యాకెట్ చూపించగా తహశీల్దార్ ఆదేశానుసారం ఎస్ఐ గారు ఎలక్ట్రానిక్ కాంటాను తెప్పించి గంజాయి ప్యాకెట్ ఉన్న గంజాయిని తూకం వేయగా 250గ్రాములు ఉన్నదని తెలిపారు.

## చౌటుప్పల్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించేలా చర్యలు తీసుకోవాలి



**చౌటుప్పల్, డిసెంబర్, 16 ప్రభాతవార్త**
చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీలోని లక్కారం 8వ వార్డులో శనివారం హెచ్‌డబ్లూసి లక్కారం, తంగడపల్లి పిహెచ్‌సిల జాస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యం, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం, వారి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన అంశాలపై సమీక్షించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చౌటుప్పల్‌లో చేయించాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప కేంద్రాల్లో త్వరలోనే మౌళిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఉప సర్పంచు గొడుగు లక్ష్మయ్య తదితరులున్నారు.

## అమ్మో.. బయోడిజిల్

### ప్రజలు అనారోగ్య బారిన పడుతున్న పట్టించుకోని సంస్థాన్ పాలకవర్గం




**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 16 ప్రభాతవార్త**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి కూత పెట్టు దూరంలో ఉన్న బయో డిజిల్ పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యాంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని, కాలుష్యాన్ని అరిట్టడంలో పంచాయతీ పాలకవర్గం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ శనివారం పలువురు కాంగ్రెష్ నాయకులు ఆరోపించారు. వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలన్న లక్ష్యంతో బయోడిజిల్ ఉత్పత్తుల ద్వారా సాధ్యమౌతుందని 2005లో పరిశ్రమను ఏర్పాటు చేశారు. అడవి ఆముదం, కానుగు విత్తనాల నుంచి తయారు చేసే క్రమంలో విత్తనాలు లభించకపోవడంతో మలేషియా నుంచి క్రూడ్ ఆయిల్, ఫామ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటూ ఇందనాన్ని ఉత్పత్తి చేస్తున్నారని, జంతువుల కొవ్వు ద్వారా సైతం ఇందనాన్ని తయారు చేయడంతో తీవ్ర దుర్వాసన వస్తుందని, సమీప తండాలు, పట్టణ ప్రజలు సాయంత్రం బయటికి వెళ్లే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. ఈ విషయంపై పరిశ్రమ ఎజిఎంకు అఖిలపక్షం విన్నవించినా పట్టించుకోవడం లేదని, కాలుష్యాన్ని అరిట్టడంలో సంస్థాన్‌నారాయణపురం పాలకవర్గం సైతం పట్టించుకోవడం లేదని లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు నేనావత్ జలందర్ నాయక్ ఆరోపించారు.

## నరసింహ్మాస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**
మండలంలోని మాంద్ర, కక్కిరేణి, ఉత్తటూరు పిల్లిగూడెం శివారులో నర్లగుట్టలో స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీనరసింహ్మా స్వామి దేవస్థానంలో స్వామి వారి దివ్య కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 23న నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.కళ్యాణోత్సవంలో పాల్గొనాలనుకునే వారు వడిబియ్యం మరియు ఇతర సామాగ్రిని తీసుకుని రావాలని మరిన్ని వివరాలకు 9394428825 చరవాణిపై సంప్రదించాలని ఆయన కోరారు.

# అటో డ్రైవర్లకు జీవన భృతి కల్పించాలంటూ అందోళన

మిర్యాలగూడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త

అర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా జీవన ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న అటో డ్రైవర్లకు 15వేల రూపాయల జీవన భృతి కల్పించి ప్రభుత్వం అదుకోవాలని శనివారం తెలంగాణ అటో మోటర్స్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో అటో డ్రైవర్లు అందోళన చేపట్టారు. హనుమాన్‌పేట ప్లైఓవర్ నుండి ర్యాలీగా బయలుదేరిన అటో డ్రైవర్లు అర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నాజర్అలీమీర్జా మాట్లాడుతూ నూతన ప్రభుత్వం తీసుకున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వలన కిరాయిలు లేక అటోల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది అటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, నెలవారీ వాయిదాలు చెల్లించే పరిస్థితి కూడా లేక తమ బ్రతుకు దుర్భరంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అటోమోటర్ రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఏడాదికి 12వేల రూపాయల పథకాన్ని



తమకు వర్తింప చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అటో డ్రైవర్లకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అర్డీఓ చెన్నయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫర్వేజ్, మౌలాలి, మట్టయ్య, సోమయ్య, వెంకటేష్, జహంగీర్, అలీ, గౌస్, అకుల శ్రీను, కోటయ్య, సురేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

---

# సృజనాత్మకత, నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలి : సందీపరెడ్డి

మిర్యాలగూడ,డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రతి మనిషి ఏదో ఒక రంగం నిర్ధిష్టమైన అభిరుచి, అలోచన కలిగి ఉంటారని వాటిని సృజనాత్మకతను, నైపుణ్యాభివృద్దిని జోడించి వెలికి తీయాలని ప్రముఖ గిన్నిస్‌బుక్ అఫ్ వరల్డ్ రికార్డు విజేత సిహెచ్ సందీపరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన క్రాఫ్ట్-నైపుణ్యత సృజన్మాతకత అనే విషయమై జరిగిన సెమినార్‌లో మాట్లాడుతూ మనుషుల్లో దాగి ఉన్న అలోచనలు, నైపుణ్యాలను బయటికి తీసి సమాజానికి పరిచయం చేసే క్రమంలో వారి సామర్ధ్యాన్ని కష్టంతో కాకుండా ఇష్టంతో అధ్యయనం చేయడంతో సరికొత్త అవిష్కరణలు చేయవచ్చన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రాయోగికంగా నిరుపయోగమైన పేపర్, వివిధ వస్తువుని వినియోగించి అందమైన అలంకరణలతో పాటు సాధారణ పరికరాలను తక్కువ ఖర్చుతో ఎలా చేయవచ్చో అనే అంశాలను వివరించారు. కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్అలీ మాట్లాడుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలతో పాటు, తమలో దాగి ఉన్న మేధాశక్తి పదును పెట్టేందుకు ఇలాంటి



కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కళాశాల డైరెక్టర్ షహలాబూతుల్ మాట్లాడుతున్న ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇలాంటి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ వాణి, సుబ్బారాయుడు, వివిధ విగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పేదలందిరికి ప్రభుత్వ వైద్యం అందించాలి

## -ఎంపిపి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రాథమిక అరోగ్య కేంద్రాల ద్వారా పేదలకు అందిస్తున్న ప్రభుత్వ వైద్యం అందరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఓగోడు ప్రాథమిక అరోగ్య కేంద్రంలో నిర్వహించిన జన అరోగ్య కమిటి సమావేశంలో అమె మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వైద్యారోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి అన్ని ప్రాథమిక ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలలో వైద్య అరోగ్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అరా తీశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో వ్యాక్సిన్ అందజేయాలని, అత్యావసర వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రమేష్, వైద్య అరోగ్యశాఖ అధికారిణి యోగశ్రీ, హెచ్ఇవోలు రవి, నర్సింహాచారి,



సర్పంచ్ విజయలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, వైద్య అరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# ఓటర్ జాబితా రూపకల్పనపై శిక్షణ

## అదనపు కలెక్టర్ ఏ. వెంకట్‌రెడ్డి

సూర్యాపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

జిల్లాలో ఓటర్ జాబితా రూపకల్పన పకడ్బందీగా ఉండాలని బిఎల్ఓ ల పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గల వారీగా ఓటరు జాబితా రూపకల్పనకు చేపట్టవలసిన బిఎల్ఓ లు చేపట్ట వలసిన విధివిదానాలపై ఏఎల్ఎంటీ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఓటర్ లిస్ట్ నవీకరణ చేయుటకు నియోజకవర్గ స్థాయిలో ఇక్కడ శిక్షణ పొందిన ఏఎల్ఎంటీ బిఎల్ఓలకు ప్రత్యేక అందించాలని సూచించారు. వికలాంగులు, 80 సంవత్సరాల వృద్దులు అలాగే యువత ఓటింగ్ శాతం పెరిగేలా బిఎల్ఓలు ప్రత్యేక కృసి చేయాలని సూచించారు. ఓటర్ జాబితాలో సర్వీస్ ఓటర్ల వివరాలు ఉండాలని ఎన్నికల సంఘం బిఎల్ఓ ఒకే బూత్‌లో ఉండేలా చూడాలని అలాగే మార్పులు, చెర్పుల వివరాలను నిశితంగా పరిశీలన చేయాలని, ఇంటింటి సర్వేలో బాగంగా ఓటర్ ఇంటి పేరు, సెల్ నెంబర్లు, ఇంటి అడ్రెస్ తప్పక పొందుపర్చాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటీ రమేస్, డీఎల్ఎంటీ లు తహాశీల్దార్లు, ఆర్. అమిన్ సింగ్, టీ సాయిగౌడ్, ఉపాధ్యయులు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

# ముమ్మరంగా వన నర్సరీ పనులు

త్రిపురారం,16డిసెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణకు హరితాహారంలో భాగంగా నిర్వహిస్తున్న వన నర్సరీలలో మొక్కల పెంపకానికి అవసరమైన పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు ఏపివో ఎన్.శ్యామల తెలిపారు. శనివారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీలలో స్థానిక పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో క్షేత్ర సహాయకులు ఉపాధిహామీ కూలీలతో వన నర్సరీ మొక్కల పెంపకానికి అవసరమైన నాణ్యమైన మట్టితో బ్యాగ్‌ఫిల్లింగ్ తదితర కార్యక్రమాలు యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆయా పంచాయతీలలో నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను పెంచేందుకు నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు అవెన్యూ ప్లాంటేషన్,పల్లెప్రకృతి వనాలలో మొక్కల సంరక్షణ తదితర కార్యక్రమాలను స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సిబ్బందిని , కూలీలను సమన్వయం చేసుకుంటూ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఆమె వెంట ఈసి కిరణ్ ,పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, తదితరులు ఉన్నారు

# విద్యుత్ కార్యాలయంలో మౌలిక వసతులు కరువు

## ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

చండూరు/గట్టుప్పల,16డిసెంబర్,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో సిబ్బందికి సరైన గదులు ,ఇతర మౌలిక వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా ఏర్పాటైన గట్టుప్పల మండలానికి ఇటీవల మండల విద్యుత్ అధికారిని నియమించారు. ఉన్న గదులు ఆపరేటింగ్ సామగ్రితో నిండిపోయింది.ఏఈకి కార్యాలయం లేకపోవడంతో సబ్‌స్టేషన్ పక్కనే ఉన్న చెట్టుకింద విధులు నిర్వహించాల్సి వస్తోంది.రికార్డులు భద్రపరుచుకునేందుకు గదులు లేక ఇబ్బందిగా మారింది.సంబందిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని సబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

# నేడు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

నకిరేకల్, డిసెంబర్ 16 ప్రభాతవార్త

నకిరేకల్ ఉపకోశాధికారి కార్యాలయ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పెన్షనర్ల సంక్షేమ సంఘం సమావేశం ఈనెల 17న ఉదయం 10:30గంటలకు శ్రీరోడ్డులోని స్థానిక సంఘభవన కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు మరియదాసు, కార్యదర్శి కందుల సోమయ్యలు తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ అదివారం నిర్వహించనున్న 33వ సర్వీసు కుటుంబ పెన్షనర్ల అవిర్భావ దినోత్సం సందర్భంగా 1953లో పుట్టిన తేది నుండి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనర్లందరిని సన్మానించనున్నట్లు తెలిపారు.

# బేటి బచావో బేటి పడావోపై అవగాహన సదస్సు

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలం వీట్ నగర్, గోడుకొండ్ల గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ లావణ్య కుమారి ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావోపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే నష్టాల గురించి, బాలికలకు ప్రభుత్వాలు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని వివరించారు. లింగ వివక్ష, మహిళా సాధికారత గురించిన ఆందోళనలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం బేటీ బచావో, బేటీ పడావో త్రిబుల్ బీపి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. లింగ పక్షపాతానికి వ్యతిరేకంగా పౌరులకు అవగాహన కల్పించడం, బాలికల సంక్షేమ సేవల సామర్థ్యాన్ని మెరుగుపరచడం వివాహాలు, బాలల ఆశ్రమ రవాణా, బాలలపై లైంగిక వేధింపుల నివారణ, చిన్న వయసులోనే బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరిస్తూ పిల్లలు అప్రమత్తంగా ఉండాలని వివరిస్తూ అత్యవసర సమయంలో 1098, 100,1800 నెంబర్స్ ద్వారా సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్స్ వాణి, స్వర్ణకుమారి, పాఠశాల సిబ్బంది, హెల్త్ సిహెచ్ఓ వెంకటాచారి, ఆశా వర్కర్స్, సూపర్వైజర్ జ్ఞానేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ పారిజాత, నీలావతి, యాదమ్మ, వినోద, రజిత, వెంకటమ్మ, తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో యువతి మృతి

గరిడేపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



డెంగ్యూ జ్వరంతో యువతి మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన కడప వినీత (29) .సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత చదువు (పిజి) చదివి ఉద్యోగం కోసం పట్టుదలతో ఎన్నో ప్రయత్నాలు చేసి కడకు ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నయువతి కొద్ది నెలక్రితమే తన తల్లి,తండ్రి చనిపోవడంతో తన స్వగ్రామంలో సోదరుల ఇంటి దగ్గర ఉంటున్న యువతికి డెంగ్యూ జ్వరం సోకడంతో శనివారం తను మరణించినట్లు కుటుంబసభ్యులు,గ్రామస్థులు తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగంకోసం ఎంతో పట్టుదలతో కృషి చేసి చదివిన వినీత ఉద్యోగం సాధించకుండానే డెంగ్యు మహమ్మారిన పడి మృతిచెందటం పట్ల కుటుంబసభ్యులతో పాటు చదువుకున్న విద్యార్థినిలు,గ్రామస్థులు విచారం వ్యక్తం చేశారు.

# మద్యం మత్తులో దాడి, కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త

మద్యం మత్తులో వ్యక్తిపై దాడి చేసిన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరికృష్ణ శనివారం తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన కారింగుల శ్రీను తన బంధువులతో కలిసి బగ్గా వైన్‌షాప్‌లో మద్యం త్రాగుచుండగా అదే సమయంలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మద్దెల జక్రయ్య బంధువులతో మద్యం త్రాగుతూ గొడవపడుతుండగా ఘర్షణను నివారించేందుకు వచ్చిన కారింగుల శ్రీనుపై మద్యం మత్తులో మద్యం బాటిల్‌తో దాడి చేసి గాయపరిచాడన్నారు.ఈ విషయంలో బాధితుడు కారింగుల శ్రీను తమ్ముడు సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఈ నెల 29 నుండి పిజి మూడో సెమిస్టర్

నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలో పిజి మూడో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుండి జనవరి 10 వరకు జరగనున్నాయని పరీక్షల నియంత్రణ అధికారి డా॥మిరియాల రమేష్ తెలిపారు.శనివారం పరీక్షల సమయసారిణిని ఆయన విడుదల చేశారు.ఈ పరీక్షలు ఆయా నిర్ణీత తేదీలలో మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నిర్వహించబడుతాయని ఈ ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు స్టేషనరీ పంపిణీ

డిండి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండిలో శనివారం రోజున యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి సహకారంతో తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, స్టేషనరీ మెటీరియల్ ను ఎంపిటీసీ ఏటి రాధిక కృష్ణ వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫర్ సేవ ఆర్గనైజేషన్ దేశంలో 21 రాష్ట్రాల్లో విద్య వైద్యం పర్యావరణం సాంకేతిక నైపుణ్యాలపై పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటావతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యూత్ ఫర్ సేవా వాలంటీర్స్ గాయాల రాఘవేందర్, అమృత రామకృష్ణ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్‌తో అధిక లాభాలు

మోతె, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



ఆధునిక వ్యవసాయం చేయడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని టీపీసీసీ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేశారు. డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేయడం వలన ఖర్చు ఆదా అవడంతో పాటు దిగుబడి ఎక్కువ వస్తుందని తెలిపారు. కూలీల ఖర్చు తగ్గుతుందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయం చేసేందుకు మొగ్గు చూపాలన్నారు.

# నంబి వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం

పెన్‌పహాడ్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన మాజీ విద్య కమిటీ చైర్మన్ నంబి వెంకటేశ్వర్లు గుండెపోటుతో శనివారం మృతి చెందగా ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు శేనగాని రాంబాబు, షేక్ సైదులు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు వెంకనర్సు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు: నాగం సుధాకర్‌రెడ్డి

నూతనకల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

కొల్లు వెంకనర్సు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొల్లు వెంకనర్సు మృతి చెందగా వారి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్, బంటు బద్రి, కొరివి గంగయ్య, వీరబోయిన వెంకన్న, బోర లింగయ్య, కొల్లు గంగయ్య, బొల్క సైదులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మార్పీఎస్ టీఎస్ చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపు మేరకు డిసెంబర్ 21న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు మేరకు శనివారం రోజు ఆలేరు పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో చలో ఢిల్లీ పిలుపు మేరకు శనివారం రోజు ఆలేరు పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో చలో ఢిల్లీ సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ కో ఇంచార్జి గ్యాదపాక మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అందే సుధాకర్ మాదిగ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాంచర్ల సిద్దులు, రాగల్ల విజయ్, కొంపల్లి సందీప్, సైదాపురం సురేస్, సందీప్, శేఖర్, రవి, యాదగిరి, వెంకటేష్, కిష్ట తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్పుకు ఘనంగా సన్మానం

ఆలేరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రభుత్వ విప్ ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం రోజున యాదగిరిగుట్ట బీర్ల నివాసంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షులు పోరాళ్ల సతీష్, యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ ఉపాధ్యక్షులు పల్లె సంతోష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన్నే సంతోష్, మైల వెంకటేశ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మోరిగాడి రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నంబి వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం

పెన్‌పహాడ్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:



పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన మాజీ విద్య కమిటీ నంబి వెంకటేశ్వర్లు గుండెపోటుతో శనివారం మృతి చెందగా ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో నాయకులు శేనగాని రాంబాబు, షేక్ సైదులు, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై తీర్మానం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

శనివారం ఉదయం 11 గంటలకు చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పురపాలక సంఘం నందు 13వ వార్డులలో నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం రూ.15 లక్షలు, పురపాలక సంఘ కార్యాలయం నందు అదనపు హాల్ నిర్మాణం కొరకు రూ.10లక్షలు, తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా నర్సరీ నిర్వహణ రూ.5లక్షలతో పట్టణ ప్రగతి, 15వ ఆర్థిక సంఘ నిధులచే పనులు చేపట్టుటకు కౌన్సిల్ నందు తీర్మానించారు. ఈ సమావేశం నందు మున్సిపల్ కమీషనర్ కె.నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు ధారెడ్డి మంజుల, కొంగరి కృష్ణ, సుర్కంటి జ్యోతి, పెద్దల చక్రపాణి, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి, మోటే రజిత, కుడికాల అఖిల, దేవరాయ



కుమార్, కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహ, మేనేజర్ శ్రీనివాస్ స్వామి, ఏఈ శ్రీరాములు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లా సెక్రెటరీని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య

**భువనగిరి ప్రభాతవార్త:**

లా సెక్రటరీ రెడ్ల తిరుపతిని శనివారం బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభుత్వా న్యాయవాది నాగారం అంజయ్య మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కోర్టులో మౌళిక వసతులను ఏర్పాటు చేయాలని, కోర్టు భవన నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయింపులపై కావాల్సిన వస్తువులను గురించి లా సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన సెక్రటరీ అన్ని సౌకర్యాలను త్వరలోనే కల్పిస్తామని ఈ విషయాన్ని న్యాయశాఖ మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి



దృష్టికి తీసుకువెళ్తానని చెప్పినట్లు న్యాయవాది పేర్కొన్నారు. ఆయన వెంట తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక దయాకర్, వీరదాసు, వెంకటరత్నం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సత్కరించిన రాజాపేట సిపిఐ బృందం

**రాజాపేట ప్రభాతవార్త:**

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను శనివారం ఆయన నివాస గృహంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం బృందం శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముద్దుబిడ్డ ఐలన్నకి ప్రభుత్వ విప్ రావడం శుభపరిణామమని రాజాపేట సిపిఐ పార్టీ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం చిగుళ్ల లింగం మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధితో మార్పు జరగనున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, అసిస్టెంట్ సెక్రెటరీ హేమలత, ఆదినారాయణ, ఒగ్గు కనకయ్య, మూల హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**



ఆలేరు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి ప్రభుత్వ విప్‌గా నియమితులైన బీర్ల ఐలయ్యను శనివారం రాజాపేట కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. రాజాపేటకు చెందిన కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు మేడిశెట్టి సురేష్, బొక్క జంగారెడ్డి తదితరులు శాలువా, పూలమాలతో సత్కరించి యాదాద్రి శ్రీ స్వామివారి అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**చింతపల్లి ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రం నాగార్జున సాగర్ హైదరాబాద్ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ఘటనలో బైక్‌పై ప్రయాణిస్తున్న రావులపాటి మాధవి రమేష్ అనే భార్య భర్తలు సాగర్ తిరుమలగిరి మండలం యల్లాపురం గ్రామం నుండి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యలో చింతపల్లి గ్రామ శివారులో కారు ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారికి చికిత్స కోసం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## చిందం కృష్ణను సన్మానించిన పద్మశాలి సంఘం

**భువనగిరి ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణ పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిందం కృష్ణను జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు గుర్రం శ్రీను నేత శినవారం యాదగిరిగుట్ట నిత్యాన్నదాన పద్మశాలి సంఘ కళ్యాణ మహోత్సవంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఆర్డీఓ ఆదేశాల మేరకు తల్లిని పోషిస్తానన్న కుమారులు

**రాజాపేట ప్రభాతవార్త:**

ఆర్డిఓ ఆదేశాల మేరకు రాజాపేటలోని ఒక వయోవృద్ధురాలు తన కుమారులు, తన బాగోగులు చూడటం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రిబ్యునల్ కాన్సిలేషన్ ఆఫీసర్ ఎర్రగుంట వెంకటేశం వాది, ప్రతివాదుల, వాదనలు విని, కుమారులు నెలకు ఒక్కరు చొప్పున పోషణ, సంరక్షణ ఆరోగ్య పరిరక్షణ చేయగలమని అంగీకరిస్తూ రాతపూర్వక అంగీకార పత్రంను ఆర్‌డిఓకి అందజేయగా ఇట్టి విచారణలో టాస్క బాధ్యులు రామచంద్రారెడ్డి, దామోదర్, సుదర్శన్ పాల్గొన్నారు.




## తుర్కపల్లిలో 13వ విడత సామాజిక తనిఖీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డిఓ నాగిరెడ్డి మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలంలో 31 గ్రామాల్లో డిసెంబర్ 2వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్వహించినట్లు తెలిపారు. 2021 డిసెంబర్ 1 నుండి 31.03.2023 వరకు కాలాన్ని పర్యటనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల్లో కూలీలకు చెల్లించిన రూ.45309294, సామాగ్రి ఖర్చు రూ.11256018, మొత్తం ఖర్చు రూ.56565312 ఖర్చు జరిగిందని తెలిపారు. సామాజిక తనిఖీలు మొత్తం రూ.9863లను రికవరీ చేసినట్లు తెలిపారు. ఏపీవోకు రూ.1000 ఈసీకి 2532 టీఏలకు 51 45 సీఈఓకు 744 పంచాయతీ కార్యదర్శులకు రూ.442 రికవరీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్యామల, ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, అంబుడ్స్ పర్సన్ వీరమల్లు, ఎస్టిఎం అంజాద్, ఎస్ఆర్పి బద్రు నాయక్, ఏపీఓ హాయ్ నర్సయ్య, ఈసీ యశోధ, టీఏలు చంద్రశేఖర్, జ్యోతి, భాస్కర్ నాయక్, శిరీష, మాధవి, సిఓలు శ్రీలత, ప్రసాద్, పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను సన్మానించిన పలువురు నాయకులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ తుర్కపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కృష్ణయ్యలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు చెందిన బీర్ల ఐలయ్యకు ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఇవ్వడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ అనుభవ వైద్యులు సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, సైదాపురం ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంకు డైనింగ్ టేబుల్ బహుకరణ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం దూది వెంకటాపురం రెండవ అంగన్వాడీ కేంద్రానికి శనివారం ఎర్రోళ్ల నక్షత్ర పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు ఎర్రోళ్ల మంజుల కర్ణాకర్ తల్లులు డైనింగ్ టేబుల్ బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడీ టీచర్స్ వసంత, సుజాత, హెల్పర్ అరుణ, అశా వర్కర్స్ నిర్మల, స్వరూపలు పాల్గొన్నారు.



# ధనుర్మాస ఉత్సవాలకు ముస్తాబైన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం

## నేటి నుండి ధనుర్మాస ఉత్సవములు ప్రారంభం

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17నుండి జనవరి 14వరకు ధనుర్మాస ఉత్సవములు అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో ఈనెల 18 న సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం, 22న ప్రత్యేక అభిషేకాలు, సర్వఆభరణాలంకారము, సాయంత్రం గాజులపూజ, ఈనెల 23న ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వారదర్శనము, 29న పుష్పాల ఒకరణము, తామరపూలతోపూజ, జనవరి 1న నూతన ఆంగ్ల సంవత్సరాది, జనవరి 5న నవనీత అలంకారము, సాయంత్రం దీపోత్సవం, జనవరి 11న కూడారై ఉత్సవం, 108 గంగాళములతో పాయసన్న నివేదన, జనవరి 14న గోదాదేవి రంగనాథుల దివ్యకళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా



నిర్వహించడానికి ఆలయ కమిటి సర్వం సిద్ధం చేశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటి కోరారు.

# కన్నులపండువగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవములు

**మేళ్ళచెరువు డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**

స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో, శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలోశనివారం శ్రీవైఖానస ఆగమఆచారం ప్రకారం శాస్త్రోక్తంగా ధనుర్మాస ఉత్సవములు కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. తొలుత విశ్వక్సేన ఆరాధన, సమస్త సకల దేవీ దేవతల స్వరూపమైన గోమాతకు గోపూజ, పవిత్ర ధ్వజ స్థంభమునకు విశేష ఆరాధనలు, పూజలు, శ్రీవెంకటేశ్వరునికి అమ్మవార్లకు అభిషేకములు, కుంకుమార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకట్రప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



హుజూర్‌నగర్ పట్టణపరిధిలోని 8వ వార్డు గోవిందపురంకు చెందిన వీసం నర్సింహారావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం నర్సింహారావు కుటుంబాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి రూ.15వేలు ఆర్థికసహాయాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నర్సింహారావు కుటుంబానికి ఎల్లపుడు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తేజావత్ రవినాయక్, సైదులునాయక్, కంకణాల పుల్లయ్య, పాశం కోటమ్మ, బెంజమన్, దాసరి పున్నయ్య, దేవిశెట్టి వేణు, సుభాష్, సాయి, నరేష్, సైదులు, అరుణ్‌కుమార్, కిశోర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



హుజూర్‌నగర్ పట్టణంలోని మున్సిపల్ 2వ, 4వ వార్డుల కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, ఒరుగంటి నాగేశ్వరరావులు శనివారం బిఆర్ఎస్‌పార్టీకి రాజీనామా చేసి హైద్రాబాద్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే మున్సిపాల్టీ ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మాజీ గ్రంథాలయ చైర్మన్ పిన్నని సంపత్, కౌన్సిలర్ అమరబోయిన సతీష్, పెండెం శ్రీనివాస్, గంజి శివ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యం పార్థివదేహానికి నివాళులర్పించిన పలువురు నాయకులు

**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 16, (ప్రభాతవార్త):**

సామాజిక కార్యకర్త, విలేకరి చింతమళ్ల శ్రీనివాస్ తండ్రి ముత్యం అనారోగ్యంతో బాధపడుతూ శనివారం అస్పత్రిలో మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ వల్లపాయు అంజయ్య, ఆంధ్రజ్యోతి విలేకరి పిట్టల సైదులు, విద్య కమిటీ చైర్మన్ ఇరిగి నాగయ్య, విలేకరులు మల్లయ్య, గుంజ శివలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దండెం శ్రీను, ఇరిగి సైదయ్య, చెరుకుపల్లి సోమయ్య, వెంకటయ్య, కోటయ్య, ఇరిగి శ్రీను తదితరులు ఉన్నారు.

# కిశోర బాలికలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ

**నాగార్జునసాగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త):**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ హిల్‌కాలనీ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నుండి కిశోర బాలికలకు బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ గంధం పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలకు భవిష్యత్తులో స్వయం ఉపాధి పొందేలా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బ్యూటీషియన్ కోర్సులో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. చదువును మధ్యలో ఆపేసిన కిశోర బాలికలకు ప్రాముఖ్యతను ఇస్తూ చదువుకుంటున్న బాలికలకు కూడా ప్రాముఖ్యతను ఇస్తూ చదువుకుంటున్న బాలికలకు కూడా ఈ శిక్షణ ఇవ్వనున్నట్లుగా తెలిపారు. హిల్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ముందుగా 30 మంది కిశోర బాలికలకు నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లుగా తెలిపారు. శిక్షన పూర్తయిన అనంతరం వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు గౌసియాబేగం, వెంకాయమ్మ, అంగన్వాడీ టీచర్లు శారదా దేవి, ఉమాదేవి, రాజేశ్వరి అంగన్వాడీ ఆయా ప్రియాంక మరియు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# మంచినీటి వసతి కల్పించాలని వినతి పత్రం అందజేత

**చిట్యాల, డిసెంబర్ 16, (ప్రభాతవార్త):**



మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో రైల్ వే ట్రాక్ దగ్గర ఉన్నటువంటి వెంచర్‌లో ఇండ్లు కట్టుకున్న వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి కమీషనర్ రామ్ దుర్గారెడ్డిలకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. మంచినీటి సౌకర్యం లేక ఆకాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణ చర్యలు తీసుకోవాలని వినతి ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి చికిలంమెట్ల అశోక్ కాలనీ వాసులు మిర్యాల అశోక్, పి.రమేష్, జాని, భరత్, యాదగిరి, వెంకన్న, శేపూరి యాదయ్య, కౌన్సిలర్ జిట్ట బొందయ్య, తదితరులు ఉన్నారు.

# పెంచికల్‌దిన్న ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్ బహుకరణ

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 16 (ప్రభాతవార్త)**



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హైద్రాబాద్‌లో స్థిరపడిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తక్కెలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ తన భార్య తక్కెలపాటి ప్రమీలారాణి జ్ఞాపకార్థం రూ.30వేలు ఖరీదు చేసే స్మార్ట్ టెలివిజన్‌ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.అనిల్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, అరిబండి రామచంద్రయ్య, కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశెట్ల లచ్చయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ వల్లంశెట్ల నరసింహారావు, గ్రామపెద్దలు సుంకర శ్రీరామ్మూర్తి, వల్లంశెట్ల కోటేశ్వరావు, వల్లంశెట్ల భుజంగంరావు, వేణు, ఎస్ఎంసి చైర్మన్ ఎం.సావిత్రి, ఉపాధ్యాయులు వీర్య, శ్యాంప్రసాద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దళితున్ని సభాపతిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞత అభినందనలు

## రాష్ట్ర నాయకుడు నామ లింగయ్య

**నాగార్జునసాగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త):**

జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి నామలింగయ్య ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధన కోసం దళితులు ఉద్యమంలో ముందుండి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం మనందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళిత సామాజిక వర్గానికి ఏ పదవులలో ఆశించిన స్థాయిలో సామాజిక న్యాయం జరగలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల



ప్రజా ప్రతినిధిగా ఒక ఎంపిటిసిస్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగిన దళిత జాతి ముద్దుబిడ్డ మాల సామాజిక వర్గానికి స్థాయి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్‌ని శాసనసభ సభాపతి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు జాతీయ మాల మహానాడు తరపున కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు.

# బాధితుడిని పరామర్శించిన డాక్టర్ రవికుమార్‌నాయక్

**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 16, (ప్రభాతవార్త):**

తిరుమలగిరి మండలం తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన ముడావత్ రామారావు ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో హైదరాబాద్‌లోని హయత్‌నగర్ డివిజన్‌లో మ్యాక్స్‌క్యూర్ అస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్‌నాయక్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట తిరుమలగిరి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు బొల్లేపల్లి రమణారాజు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# మహా వైభవంగా అయ్యప్ప మండల పూజ

**కొండమల్లేపల్లి 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రమౌళీశ్వర హరిహరపుత్ర అ య్యప్ప స్వామి దేవాలయంలో శనివారం జరిగిన అయ్యప్ప మండల పూజలో అయ్యప్ప శరణుగోషతో మాంమ్రోగింది. కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామస్తులు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో మహా మండల పూజ నిర్వహించారు. ప్రతాప్‌రెడ్డి గు రుని స్వామి, ప్రభాకర్‌రెడ్డి గుర స్వాముల ఆధ్వర్యంలో పాలా గణ పతి శర్మ, పాలా సదాశివశర్మ, దేరం జయప్రకాష్ శర్మ, ఘంటసాల శివప్రసాద్ శర్మ పురోహితుల మంత్రోచ్చరణ మధ్య మండల పూజ వేడుకలు ఘనంగా జరిగాయి. సుప్రభాతం, స్వామి వారి నిత్య పూజలు, ప్రణవపతాక ఆవిష్కరణ, సర్వ దేవత, పూజలు గణపతి హోమం, స్వామి వారి అభిషేకం, సహస్ర అర్చన తదుపరి నివేదన మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం మహాన్నదాన కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. వేదికపై అయ్యప్ప గణపతి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. గోవిందు యాదగిరి ఆధ్వర్యంలో భజన పాటలు కళ్లు చెదిరే విద్యుత్ వెలుగులు గ్రామమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. ఈ మహోత్సవంలో అన్ని మాలధారుల స్వాములు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పదునెట్టాంబడిసి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హారతులను అందించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో పట్టణ ప్రాంతం భక్తి గీతాలతో మారు మోగింది. వివిధ గ్రామాల స్వా ములు భారీ ఎత్తున తరలివచ్చారు. దాతల సహాయంతో అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట్‌రెడ్డి స్వామి, సుదర్శన్‌రెడ్డి స్వామి, సాంబశివుడు స్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి బాలరాజుగౌడ్, బాడీ లాంగ్వేజర్ గణేష్ స్వామి, నీలీ లక్ష్మయ్య, జనార్ధన్ స్వామి, తోటపల్లి కృష్ణ స్వామి, నరేష్ స్వామి, శ్రీనివాస్ స్వామి, లక్ష్మయ్య స్వామి, దనయ్య తదితరులు పాల్గొన్నారు.






# దుస్తుల పంపిణీ

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని కవనెంట్ చర్చ్‌లో చిల్డ్రన్ క్రిస్మస్ సందర్భంగా ఫ్యామ్లి బేసిక్ కేర్ రెబ్బవరపు జేమ్స్ సహకారంతో అందించిన దుస్తులను 100 మంది పిల్లలకు స్థానిక ఎస్ఐ ప్రసాద్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిసి సోషల్ వర్కర్ అరుణ్‌కుమార్, స్యామేల్ సుధీర్, బద్రుపాల్ నాయక్, విజయ్, ఫల్సాన్ నాయక్, చర్చి పాస్టర్ ఇరుగు సంసోన్, లింగచారి, ప్రభుదాస్, పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మట్టపల్లిలో ధనుర్మాస ఉత్సవాలు

**మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభంకానున్నాయని ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు మట్టపల్లిరావు,విజయ్‌కుమార్,ఆలయ కార్యనిర్వహణఅధికారి సిరికొండ నవీన్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పవిత్ర కృష్ణానదితీరంలో పవిత్ర క్షేత్రంగా విరాజిల్లుతున్న మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలోని గోదాదేవి సన్నిధినందు నేటి(ఆదివారం)నుండి ప్రతినిత్యం ధనుర్మాసం సందర్భంగా తెల్లవారుజామున శ్రీమాన్ కుమ్మరికుంట్ల బదరీనారాయణాచార్యులచే తిరుప్పావై సేవాకాలం,మరియు విశేషఅర్చనలు ప్రతినిత్యం జరుగును.కావున విశేష కార్య క్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు ధనుర్మాసం మొత్తం తమ గోత్రనామాలతో పూజలు జరిపించుకోవచ్చని,ధనుర్మాసంలో స్వామి వారిని దర్శించుకుంటే పుణ్యం చేకూరుతుందని, భక్తుల ఆలయానికి చేరుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు అన్నారు.

# ఉపాధి హామీ పనులను పకడ్బందీగా అమలు చేయాలి

**మఠంపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త**



ఉపాధిహామీ పథకం సమర్ధవంతంగా అమలయ్యేలా పంచాయితీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తగు చర్యలు తీసుకోవాలని హనుమంతులగూడెం సర్పంచ్ బారెడ్డి రజిత,మఠంపల్లి ఉపసర్పంచ్ జాల కిరణ్ అన్నారు.శనివారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జరిగిన ఉపాధి హామీపథకంపై నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని,నిబంధనలకు అనుగుణంగా పనులుచేయాలని,అవకతవకలు జరగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని కోరారు.గత 5రోజులుగా ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ బృందం చేపట్టిన సర్వే నివేదికను గ్రామసభలలో డిఆర్‌పిలు చదివి వినిపించారు.ఈకార్యక్రమంలో ఎస్ఆర్‌పి రమేష్,ఏపివో ఉమ,టీఏలు మల్సూర్,బుంగయ్య,నర్సింహ,సక్రునాయక్,ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# సిఎస్ఐ చర్చిలో మినీ క్రిస్టమస్ వేడుకలు

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**



ఈ నెల 25న క్రిస్టమస్ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాల్టీ సిఎస్ఐ మార్క్ చర్చిలో శనివారం ఇంటింటి క్యారల్స్, క్రీస్తు జన్మదిన మహోత్సవాల వేడుకల్లో యువకులు, మహిళలు సంఘ సభ్యులు హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ అంటూ ఆనందోత్సహాల మధ్య నిర్వహించారు. డయాసిస్ ఆఫ్ కరీంనగర్ వారి నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ప్రతి ఇంటికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ రెవ.పురుషోత్తం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాస్టర్ పురుషోత్తం మాట్లాడుతూ క్రీస్తు జన్మదిన ప్రాముఖ్యతను వివరిస్తూ తన ప్రసంగం ప్రార్థన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఫాస్టేట్ సెక్రటరీ గంట సాల్మన్, ఫణిగిరి గ్రూప్ జిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంట యాకుబ్, ఫణిగిరి గ్రూప్ యూత్ సెక్రటరీ చింతపల్లి విజయ్, సంఘస్తులు పెరుమాళ్ల చిన్ని, మద్దెల ప్రభుదాస్, వరుణ్, సందీప్, ఉదయ్, నాగార్జున, జయశీల, అపరంజమ్మ, వసంత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందుగలలో బేటి బచావో బేటీ పడావో పై అవగాహన సదస్సు

**మాడ్గులపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**

బాల్యవివాహాలు, బ్రుణహత్యలకు స్వస్తి పలికి ఆడపిల్లలను రక్షించాలి, చదివించాలని ఏసిడిపిఎస్ దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ బేటిపడావో బేటి బచావో కార్యక్రమ లక్ష్యం, బాలల హక్కులు, చట్టాలు, కిషోర బాలికలు తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, బాలికల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్‌లైన్ నెంబర్ 181తో పాటు 100 నెంబర్ పనితీరు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, రజని, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సునంద, ఎఎన్‌ఎం ఆశా వర్కర్లు గిరిజ నాగమణి, ఆర్‌బిఎస్‌కె డాక్టర్లు రేష్మ, నగేష్‌లతో పాటు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.




# బాలుర వసతిగృహాన్ని తనిఖీ చేసిన ఎంపిపి గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 16 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని బిసిబాలుర వసతిగృహాన్ని శనివారం ఎంపిపి గూడెపు శ్రీనివాస్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాస్టల్‌లోవిద్యార్థులకు మెను సరిగ్గా అందిస్తున్నారా ..లేదా అని విద్యార్థులను అడిగి తెల ఎసుకున్నారు.అలాగే వసతిగృహం పరిసరాలు పరిశుభ్రతను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వై.మాధవరెడ్డి,సహాయ అధికారి ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి

## - నాబార్డు డిడిఎం జయప్రకాష్

మంథని రూరల్ - ప్రభాతవార్త

సైబర్ నేరాలు పెరిగిపోతుండటంతో బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని నాబార్డు ద ఇడిఎం జయప్రకాష్ అన్నారు. మంథని కెడిసిసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక, అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై మండలంలోని నాగెపల్లి, అడవిసోమన్‌పల్లి, మల్లారం, ఆరెంద గ్రామాల్లో శనివారం సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిడిఎం జయప్రకాష్, మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్‌నేరాలు పెరిగిపోతున్నందున ఎటిఎం పిన్‌నంబర్లు ఓటిపి పాస్వర్డు లు ఇతరులకు చెప్పకూడదన్నారు. అదేవిధంగా ఎటిఎం పిన్ నంబర్లను తరుచూ మార్చుకోవాలన్నారు. కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ మాట్లాడుతూ నగదు రహిత లావాదేవాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. సహకార సంఘం బ్యాంకులో క్రాప్ లోన్ ఉన్న ప్రతి ఒక్కరికి కెసిసి కార్డులు పొందాలన్నారు. ఎఫ్‌డిలపైన సాధారణ పౌరులకు 7.25శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీ కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగు పర్చటానికి సహకార బ్యాంకు సంఘాల ద్వార అందిస్తున్న రుణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా సహకార



బ్యాంకు ద్వార పాడిపశువులు, గొర్రెలు, పండ్లు, ఆయిల్ ఫాం తోటల పెంపకం, పాలిహౌస్‌లు, పవర్‌టిల్లర్లు, గోదాంలకు ట్రాక్టర్లు, హార్వేస్టర్లు,గోల్డులోన్లు, స్వయం సహాయక సంఘాలకు గృహనిర్మాణాలకు, కొనుగోల్లు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య, మార్టిగేజ్,ఎస్ఎస్‌జి,జెఎల్‌జి, ఇండ్ల రిపేర్లకు, ఇంటీరియల్ డెకరేషన్లకు మొదలైన వాటికి రుణాలు అందించనున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా గూగుల్‌పే, ఫోన్‌పే ఆన్‌లైన్ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు డిఇ దిలీప్‌కుమార్‌తో పాటు బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన విజ్ఞాన్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు నోముల నాగేశ్వర్‌రావు ఇటీవల స్వర్గస్తుడు కావడంతో,1984..85 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్న నాటి స్నేహితులు మృతుడైన స్నేహితుని కుటుంబానికి రూ.1లక్ష ఆర్థిక సహాయం అందచేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు కిషన్,గ్రామ సర్పంచ్ రాంమూర్తి,ఎంపిటీసి తమ్మడపల్లి రజిని కుమార్,వార్డు సభ్యులు పరిపాటి రవీందర్ రెడ్డి,నోముల ప్రసాదు,నాల్లం ప్రకాష్‌తోపాటు బంధువులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వన భోజనాల పోస్టర్ ఆవిష్కరించిన గౌడ సంఘం అధ్యక్షులు సంపత్

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు ఆదివారం సంజీవయ్య పార్క్ నెక్లెస్ రోడ్డు, హైదరాబాద్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గోపా 42వ వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ గోపా ప్రెసిడెంట్ దూలం సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కేంద్రంలో నెక్లెస్ రోడ్డులో గల సంజీవయ్య పార్కులో మధ్యాహ్నం 12గంటలకు కార్తీక వన భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేసినందున గౌడ కుల బాంధవులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ వన భోజనాల కార్యక్రమానికి రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్, వివేక నంద గౌడ్, ప్రకాశం గౌడ్‌తోపాటు రాష్ట్రంలోని పలు పార్టీల గౌడ ముఖ్య



నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు పులి రాజు గౌడ్, సభ్యులు కైరీ లింగయ్య గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్, వంగ తిరుపతి గౌడ్, గోపా సభ్యులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# మంథని మున్సిపల్ కమీషనర్‌గా మల్లికార్జునస్వామి

## ఒక్కరోజులోనే బదిలీ అయిన బాలకృష్ణ

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ కమీషనర్‌గా గుట్టల మల్లికార్జునస్వామిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని మున్సిపల్ కమీషనర్‌గా బాలకృష్ణను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులుజారీ చేయగా శనివారం ఆ ఉత్తర్వులను రద్దు చేసి తిరిగి మల్లికార్జునస్వామిని నియమిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్‌గా బదిలీపై వస్తున్న మల్లికార్జున స్వామి గతంలో మంథని మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహించారు. ఆసమయంలో వైన్‌షాపులను ట్రేడ్‌లైసెన్సు బకాయిల కోసం సీజ్ చేశారన్న ఆరోపణలపై అప్పటి ప్రభుత్వం అతనిపై చర్యలు తీసుకుంది మల్లికార్జున స్వామివివిధ మున్సిపాలిటీ కమీషనర్‌గా విధులు నిర్వహించి కోస్గి మున్సిపల్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉత్తమ కమీషనర్‌గా జాతీయ అవార్డుతో పాటు రాష్ట్ర అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం మల్లికార్జున స్వామి బొల్లారం మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా బదిలీపై మంథని మున్సిపాలిటికి కమీషనర్‌గా నియమించబడ్డారు.

# ఎఐటియుసిని గెలిపించుకుందాం, సింగరేణిని కాపాడుకుందాం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈసారి జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎఐటియుసిని గెలిపించుకొని, ప్రైవేటీకరణ నుంచి సింగరేణిని కాపాడుకోవాలని ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి ఓసిపి 2 సిహెచ్‌పిలో ఎఐటియుసి ఫిట్ సహాయ కార్యదర్శి అల్లి రమేష్ అధ్యక్షతన శనివారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి పుట్టింది మొదలు ఇప్పటి వరకు ఎఐటియుసి యూనియన్ అనేక హక్కులను సాధించిన ఘనత ఉందని అన్నారు. అలాంటి హక్కులను మిగతా కార్మిక సంఘాలు కాలరాస్తూ కార్మికులకు తీరని నష్టాన్ని చేకూరుతున్నాయని అన్నారు. అలాంటి సంఘటాలకు సరైన గుణపాఠం చెప్పాలని, ఎఐటియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, జిగురు రవీందర్, బి.అన్నారావు, బి.శ్యాంసన్, గంధం సాంబ శివరావు, బుర్ర తిరుపతి, ఎస్.వెంకటేశ్వర్లు, ఎజ్జ రాజయ్య, నారాయణ, రాజ్‌కుమార్, కిషోర్, రాజేంద్ర ప్రసాద్, రాకేష్, సమ్మయ్య, మహేందర్, రాజశేఖర్, యాదగిరి తదితరులున్నారు.

# ఈ నెల 26న అరుణాచల గిరి ప్రదర్శనకు వేములవాడ నుంచి సూపర్ లగ్జరీ బస్సు

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 26న పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షణకు వేములవాడ బస్ డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సును నడుపుతామని డిపో మెనేజర్ తెలిపారు. డిసెంబర్ 24వ తేదీ రాత్రి 8గంటలకు వేములవాడ బస్టాండ్ బయలుదేరిన బస్సు మరుసటి రోజు రాత్రి 9గంటల వరకు అరుణాచలంలో ఉంటుందని అన్నారు. గిరి ప్రదక్షిణ పూర్తయిన తరువాత ఈ నెల 26వ తేదీ సాయంత్రం వేములవాడకు బయలుదేరుతుందని చెప్పారు. అరుణాచల గిరి ప్రదక్షణకు తెలంగాణ ఆర్టీసీ బస్సు ఒక్కొక్కరికి 4500 చొప్పున ప్యాకేజీ ఏర్పాటు చేసిందని, ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించడంతో వేములవాడ కాంగ్రెస్ నాయకులు మొక్కు తీర్చుకునేందుకు శనివారం పాదయాత్రగా కొండగట్టు వెళ్లారు. పాదయాత్రకు బయలుదేరుతున్న నాయకులు, కార్యకర్తలకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పార్టీ కండువా కప్పి సాగనంపారు. పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీకి చెందిన లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్, హరీష్ ఉన్నారు.

# నేడు మంత్రి శ్రీధర్‌బాబు మంథనికి రాక

## - ఘన స్వాగతానికి ఏర్పాట్లు పూర్తి

మంథని - ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యేగా 5వ సారి ఘనవిజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా నేడు ఆదివారం మంథనికి మంత్రి శ్రీధర్‌బాబు వస్తున్న సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మంథని ఎంపిపి కొండ శంకర్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి మంథని నియోజకవర్గం కేంద్రానికి వస్తున్న సందర్భంగా నియోజకవర్గం ప్రారంభమైన గొల్లపల్లి గ్రామం శివారు నుండి కార్యకర్తలు ఘనస్వాగతం పలుకనున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మంథని మండలం ప్రారంభం నుంచి పట్టణం వరకు రెండువైపుల స్వాగత తోరణాలతో పాటు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికే విధంగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. మంథని పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో నిర్వహించే విజయోత్సవ సభకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు యూత్‌కాంగ్రెస్ నాయకులు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

## న్యాయమూర్తుల, పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి




**భువనగిరి ప్రభాతవార్త:**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఏ.జయరాజు డిసెంబర్ 30వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీసు, జిల్లా పరిపాలన యంత్రాంగం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష సమావేశాన్ని, భూ సేకరణ కేసుల పరిష్కారానికై జాయింట్ కలెక్టర్ ఏ.భాస్కర్ రావుతో ప్రత్యేక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఏ.జయరాజు మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికై తరుచుగా సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నట్లు కేసుల పరిష్కారానికి ప్రజలకు తగు సమాచారం ఇచ్చి వారి కేసులను పరిష్కరించుకొనే విధంగా కృషి చేయాలని కోరారు. దీనికై ఇప్పటికే అన్ని కోర్టు ప్రాంగణాలలో ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు చేసామని తెలిపి న్యాయవాదులు, పోలీసు, ఎపిపిలు, జిల్లా యంత్రాంగం అందరూ భాగస్వాములై రాజీ పడతగు కేసులు పరిష్కరిస్తే తద్వారా కక్షిదారులు నేర ప్రవృత్తిలో మార్పు చెంది సమాజ శ్రేయస్సుకు దోహద పడటమే కాక నేర స్థాయి ఎక్కువ ఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపి పోలీసు, పి.పీలకు తగు సూచనలు చేశారు. దాదాతు మొత్తంగా 4700 కేసులను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా అన్ని విధాల కృషి చేస్తున్నటులన, బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్ సంస్థలు ప్రి లిటిగేషన్‌ల ద్వారా పరిష్కరించుకోవటానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక సమావేశములో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఏ.భాస్కర్ రావుకు కోర్టులో పెండింగులో ఉన్న భూసేకరణ వివాదాలను దాదాపు 12 కేసులను పరిష్కారానికై గుర్తించినట్లు, జాతీయ లోక్ అదాలత్‌లో ఇట్టి కేసులను పరిష్కరించటానికై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇన్చార్జ్ కార్యదర్శి కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డి.నాగేశ్వర రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ జి.కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.నవీన్ కుమార్, భువనగిరి ఎసిపి వెంకట్ రెడ్డి, ఆలేరు ఎపిపిఓ పద్మజ, రామన్న పేట ఎపిపిఓ ఖాజా నిజాముద్దీన్, చౌటుప్పల్ ఎపిపిఓ అవినాష్, ట్రాఫిక్ సిఐ మధుసూదన్, ఇన్స్పెక్టర్ మల్లయ్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్న పేట,ఆలేరు,చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెర్వులో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలి



**సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 16 ప్రభాతవార్త**
సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగేను ఆ గ్రామ సర ్పంచు సుర్వి యాదయ్యగౌడ్ కోరారు. ఈ మేరకు శనివారం వినతిపత్రం అందజేవారు. గ్రామ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు పలు దఫాలుగా ఆర్డిఓ, కలెక్టర్, తహహశీల్దార్‌లకు విన్నవించినా నూతన రేషన్ షాపును ఏర్పాటు చేయడం లేదన్నారు. ప్రజల సౌకర్యార్థం నూతన షాపును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# దేవాలయాల అభివృద్ధికి సహకరించాలి

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**
నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయాల నిర్మాణ కమిటి సభ్యులు కోరారు. దేవాలయాల నిర్మాణానికి విరాళాలు సేకరించడానికి వారు గ్రామస్థులను కలువగా ఎంతో సంతోషంతో తమకు సహకరిస్తున్నారని వారు అన్నారు. విరాళాల సేకరణలో భాగంగా శనివారం పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పసునూరి దయాకర్ రూ.10016/- అందించారు. మరో వ్యాపారవేత్త నల్లగొండ లక్ష్మణ్ రూ.5016/- లు అందజేశారు. అదే విధంగా అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, పుల్లెంల లింగయ్య, ఇడుకుళ్ళ భిక్షమయ్య, పుల్లెంల అచ్చాలు, సామ కొండల్ రెడ్డి, కొప్పు శ్రవణ్, బోయపల్లి శ్రీనివాసులు, నాగరాజు, ఆమనగంటి రాములు పాల్గొన్నారు.




# పల్లె దావఖనాను సందర్శించిన నాణ్యతా ప్రమాణాల బృందం



**చింతపల్లి ప్రభాతవార్త:**
చింతపల్లి మండలం వింజమూర్ గ్రామ పెల్ల దావాఖనను శనివారం నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్స్ టీం అధికారులు జాతీయ ఆరోగ్య నాణ్యత ప్రమాణాల బృందం సభ్యులు డాక్టర్ బాలకృష్ణన్, డాక్టర్ మౌసాం గౌడ్‌లు సందర్శించారు. రోజువారీగా ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ, ల్యాబ్, రిఫరల్ సేవలను ఆరా తీశారు. గర్భిణీలకు అందించే సేవలు, ఎన్‌సీడీ కార్యక్రమాలను పరిశీలించారు. సిబ్బందితో వారు మాట్లాడుతూ.. జాతీయ ఆరోగ్య స్థాయి ప్రమాణాలు పాటించాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యాధులతో బాధపడే వారికి మానసిక స్థయిర్యాం పెంపొందించాలన్నారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. వారి వెంట జిల్లా ఉప వైద్య అధికారిని కృష్ణకుమారి, డీపీఓ ఉమామహేశ్వరి, చింతపల్లి వైద్యాధికారి, ఎంఎల్‌హెచ్‌పి యాస్మిన్ ఖాన్, సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

## శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్‌కు నిధులు మంజూరు అవుతాయని అంచనా ...ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,16డిసెంబర్,ప్రభాతవార్త:**
ఏళ్లుగా ఎదురు చూస్తున్న శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్ పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రీన్ సిగ్నల్ లభిస్తుందని ఈ ప్రాంత రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. 13ఏళ్లుగా నిలిచిపోయిన పనులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తవుతాయని ఈ ప్రాంతవాసులు ఆశగా ఎదురు చూస్తున్నారు. శేషిలేటివారు,వెల్మేకన్నె ఫీడర్ ఛానల్ పనులకు నిధులు మంజూరు చేయించి రైతులకు అండగా ఉంటానని ఎన్నికలకు ముందు రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**2010లో పనులు ప్రారంభం:**
నాంపల్లి మండలం జాన్ తండానుంచి చండూరు మండలం కస్తాల మాధవరావు చెరువు 12 కిలోమీటర్లవరకు ఫీడర్ ఛానల్ ద్వారా నీరు వచ్చేలా 2010లో పనులు ప్రారంభించారు. అప్పటి ప్రభుత్వం రూ.4కోట్ల 50లక్షల నిధులు విడుదల చేసింది. ఫీడర్‌ఛానల్ పరిధిలో దేవరకొండ,నల్లగొండ రెవెన్యూ డివిజన్‌లు ఉండటంతో ఆ రెండు కార్యాలయాల సమన్వయంలోపంతో రైతులకు సమయానికి భూపరిహారం ఇవ్వలేక పోయినా పనులకు సహకరించారు. అప్పటికీ 70శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. సంబందిత కాంట్రాక్టర్‌కు రూ.కోటి 20లక్షల బిల్లు అధికారులు చెల్లించారు. అయితే పరిహారంపై స్పందన లేకపోవడంతో రైతులు ఆంధోళకు దిగారు. దీంతో పనులు ముందుకు సాగడంలేదు. చేసిన 70శాతం కాలువ,బ్రిడ్జిలు, చెక్‌డ్యాంలు పూర్తిగా పూడిపోయాయి.

**గతంలో రైతులతో ఒప్పందం:**
శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్ పూర్తి చేయడానికి నాంపల్లి మండలం జాన్ తండా నుండి కస్తాల గ్రామం వరకు 12 కిలోమీటర్ల మేర సుమారు 52ఎకరాల భూమి రైతులు కోల్పోవాల్సి వస్తోంది. ఎకరాకు ఆనాడు రూ.4 లక్షల 50వేలు నష్టపరిహారం ఇచ్చేందకు అధికారులు రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ నేడు భూమల ధరలు పెరగడంతో తమకు నష్ట పరిహారం పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలోనే 28ఎకరాలకు నష్ట పరిహారం మంజూరు కావడంతోపాటుగా టోకెన్స్ కూడా రైతులకు అందజేశారు. నగదు మాత్రం ఖాతాల్లో జమ చేయలేదు.

**అధికారుల అలసత్వం:**
అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఫలితంగా శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్ పనులు ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెన్నక్కు అనే చందంగా సాగాయి. ఫీడర్ ఛానల్ పనులు పూర్తయితే బీడు భీములు సాగు చేసుకుందామనే రైతుల ఆశలు ఫలించలేదు, పనులు పూర్తవుతాయని ఈ ప్రాంత రైతులు 13ఏళ్లుగా ఎదురు చూడక తప్పలేదు. భూపరిహారం ఇచ్చి పనులు చేయాలని రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి అలసిపోయారు. 13ఏళ్ల క్రితం చేసిన ఎస్టిమేషన్ నేటి ధరలకు పనులు చేయలేమని సంబందిత కాంట్రాక్టర్ చేతులెత్తేయడంతో రీ ఎస్టిమేషన్‌లో సుమారు రూ. 15కోట్లనుండి 16కోట్లవరకు అవసరమని అధికారులు గతంలో అంచనా వేశారు. పనులు పూర్తయితే గుర్రంపోడ్, చండూరు, నాంపల్లి మండలాలకు చెందిన సుమారు 3వేల పైచిలుకు బీడు భూములు సాగులోకి రానున్నాయి. అంతేకాకుండా ఈ ప్రాంత బభూగర్భ జలాలు కూడా పెరుగనున్నాయి. అయితే 13ఏళ్ల క్రిత ఎస్టిమేషన్ 4.50కాగా, నేడు కాల్వ పనులకు భారీగా నిధులు పెంచాల్సి వస్తోంది. ఇప్పటికే ఆగిన కాల్వ పనులను ఐబి అధికారులు ఇటీవల పరిశీలించారు. ఫీడర్ ఛానల్ పనులు , కాల్వ పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేధిక అందించారు.

**కాల్వ పనులు పరిశీలించాం: ఐబి డిఈ ఖాసీం**
శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్ పనులను గతంలో ఒకసారి పరిశీలించాం. గతంలో చేసిన పనులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాల్వ పరిస్థితిపై సిఈకి నివేదిక అందించాం. ఉన్నతాధికారులు ఆదేశిస్తే రీ ఎస్టిమేషన్ వేస్తాం. పాత కాంట్రాక్టర్ పనులు చేయనని రాత పూర్వకంగా ఇచ్చారు.



# యాసంగిలో ఆరుతడి పంటలను సాగు చేయాలి

## మండల వ్యవసాయాధికారి సైదానాయక్

**మాడ్గులపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:**
యాసంగి సీజన్‌లో నీటి ఎద ్దడి నివారణకు రైతులు ఆరుతడి పంటలను తక్కువ నీటితో ఎక్కువ మొత్తంలో సాగు చేయవచ్చునని మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. మాడ్గులపల్లి మండలం చెర్వుపల్లి, దాచారం గ్రామాలలో యాసంగి రైతులు సాగు చేసి వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నుంచి నవంబర్ మాసంలో వేసిన వేరుశనగ పైరు ప్రస్తుతం పూతదశలో ఉందని చివరి సారిగా అంతర కృషి చేసి హెక్టారుకు 500కిలోల జిప్సంను 5సెంటిమటర్ల లోతులో మొక్క దగర వేసి మట్టితో ఎగదోసిన అనంతరం నీరు పెట్టాలన్నారు. రైతులు పంటల సాగులో యాజమాన్య పద్దతులు పాటించి మంచి దిగుబడి సాధించాలన్నారు. మోతాదాకు మించి ఎరువులు పురుగు మందులను వాడవద్దని, అలా చేస్తే లాభం కంటే ఎక్కువగా నష్టం కలిగించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ప్రస్తుతం మినుము పంటను సాగు చేయవచ్చు. నిపియు 31రకం మినుము విత్తనములను సిఫారస్సు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి, రైతులు కృష్ణారెడ్డి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.